

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ అంటే అభివృద్ధి... కాంగ్రెస్ అంటే అవినీతి

- కాంగ్రెస్ కావాలా కరెంటు కావాలా
- బ్రోకర్ల మాటలకు మోసపోవద్దు
- 60 వేల మెజార్టీతో విజయం సాధిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

బిఆర్ఎస్ అంటే అభివద్ధి సంక్షేమ పాలన అని, కాంగ్రెస్ అంటే అవినీతి పాలన అని, బిఆర్ఎస్ కావాలా కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని శాతాపురం, ఈరవెన్ను, గూడూరు, బమ్మెర గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దేవి లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అభివద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నాణ్యత గల 24 గంటల కరెంటు అందిస్తుంటే కాంగ్రెస్ పార్టీ రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని కుట్ర చేస్తుందని,



మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా, 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పాలకుర్తి నియోజక వర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివద్ధి చేశానని, పాలకుర్తి ప్రాంతాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేశానని తెలిపారు. ప్రజలను మాయమాటలతో మోసం చేసేందుకు బ్రోకర్లు వస్తున్నారని, బ్రోకర్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ప్రజల సహకారంతో నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో 60 వేల మెజార్టీతో విజయం సాధిస్తానని, ప్రజలు రాష్ట్రంలో మరోమారు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. మూడవసారి కెసిఆర్ సీఎం అవుతారని తెలిపారు. అర్హులైన దళితులందరికీ దళిత బంధు, బీసీ లందరికీ బీసీ బందు, మహిళలకు గహలక్ష్మి పథకాలను అందిస్తామని, ఎన్నికల తరువాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. మూడవసారి సీఎం కేసీఆర్



ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలందరికీ 3000 అందిస్తామని తెలిపారు. అవసరాలు తీర్చుకొని అభివద్ధి చెంది కొంతమంది వెన్నుపోటు పొడిచి లక్షలకు ఆశపడి ఇతర పార్టీలకు వెళ్లారని, వెన్నుపోటు దారులను ప్రజలు నిలదీసి ప్రశ్నించాలని కోరారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలు బతుకమ్మలు, కోలాటాలు, డబ్బు చప్పులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

- వరద వరద బాధితులను ఆదుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం..
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కాంగ్రెస్ తో నే సాధ్యమని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మోరంచపల్లి గ్రామంతో పాటు కొంపల్లి, కొంపల్లి తండా, గుడాడ్ పల్లిలి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కటంగూరి రామ్ నరసింహరెడ్డి, వై ఎస్ ఆర్ టి పి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, భూపాలపల్లి రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య ఇతర నాయకులతో కలిసి ప్రజా దీవెన యాత్ర కార్యక్రమం నిర్వహించారు. యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టి, మంగళ హారతులు ఇచ్చి, పూల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో రూపొందించిన కరప త్రాన్ని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందజేశారు. అనంతరం నిర్వహిం చిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ.. మోరంచపల్లి గ్రామానికి వరద ముప్పు ఉందని తెలిసి కూడా, గ్రామ ప్రజలను ఆదుకోని బీఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. కెసిఆర్ కు ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే, విపత్తు జరిగిన సమయంలో ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కేసీఆర్ కు ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. కేసీఆర్ అవినీతి పాలన అంతం చేయడానికి ఒక్కసారి సోనియాగాంధీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గత నాలుగు నెలల క్రిందట భూపాలపల్లి నియోజకవర్గంలో మొరంచపల్లి గ్రామంలో 63 సెంటీమీటర్ల వర్షం నమోదయి, ప్రాణ ఆస్తి నష్టం జరిగితే, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం తరపున నామమాత్రంగా సహాయ

మిగతా2లో...

సీతక్క గెలుపు ఖాయం..

సీతక్క ప్రచార పోరు..

- సీతక్కకు ములుగు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం

నవతెలంగాణ -తాడ్వాయి

సీతక్క... తెలుగు సమాజానికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. అసలు పేరు ధనసరి అనసూయ అంటే అందరికీ గుర్తొస్తారో లేదో గానీ సీతక్క అని చెబితే మాత్రం ఠక్కున గుర్తుకొచ్చేస్తారు. తనుసరి అనసూయ అలియాస్ సీతక్క ములుగు జిల్లాలోని ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 1971 జులై 9న జన్మించింది. అనసూయ (సీతక్క) తెలంగాణకు చెందిన రాజకీయ నాయకురాలు. ములుగు శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే, అణగారిన ప్రజల్లో చైతన్యం కోసం రాజకీయాల్లో చేరడానికి ముందు 15 ఏళ్లకు పైగా మావోయిస్టు (జనశక్తి) అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైట్

మిగతా2లో...





సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి, ఇన్చార్జీలు

నవతెలంగాణ -ములుగు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 24న సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తరుపున ప్రచారానికి రానున్నారు. ఈ సంద ర్భంగా ఆదివారం ఆ పార్టీ ములుగు ఎన్నికల ఇంచార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ సాంబారి సమ్మా రావులు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేయనున్న సభా స్థలి ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడా చిన్న సమస్య లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. సభకు రానున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట వెంకటపూర్ ఎన్నికల ఇంఛార్జి సాంబారీ సమ్మరావు,రోడ్లు భవనాలు సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్, మాజీ పిఎసిఎస్సి చైర్మన్ సత్యనారాయణరావు, యూత్ బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ కోయిల మహేష్, సానికొమ్ము రమేష్‌రెడ్డి, పోదాం కృష్ణ ప్రసాద్, ఎంపిటిసి గొర్రె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఆరాటపడే ఏకైక నాయకుడు కేసీఆర్

- బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర, ఎమ్మెల్సీలు సిరికొండ,బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-గణపురం

గ్రామాలు అభివద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి బసవరాజు సారయ్య అన్నారు ఆదివారం మండలా కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అభివృద్ధి చేసిన పార్టీని అభివృద్ధి పథంలో ఉంచిన నాయకుడిని ప్రజలు గుర్తించి ఆదరించాలని మధుసూదనాచారి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రెండు



పర్యాలుగా ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణా రెడ్డి,నేను ఒక పర్యాయం స్పీకర్‌గా ఉన్నప్పుడు నియోజకవర్గం అభివద్ధికి కషి చేశామని మా ఇరువురి అభివద్ధిని గణపురం మండల ప్రజలు గుర్తించి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ముచ్చటగా మూడోసారి

మిగతా2లో...

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం నవంబర్ 20, 2023 www.navatelangana.com

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోఆదివారం భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

సహకారాలు అందించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రమణారెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించండని సూచించారు. నియోజకవర్గ ప్రజలారా, మళ్లీ మోసపోకండి.. మోసపోయి, గోసపడకండని ప్రజలనుద్దేశించి అన్నారు. నోట్ల కట్టలతో మీ దగ్గరికి వస్తున్న వారిని ఎక్కడికక్కడ నిలదీయండని అన్నారు. ప్రజల తెలంగాణను తిరిగి మళ్లీ సాధించుకుందామని అన్నారు. అవకాశం ఇచ్చి గెలిపిస్తే, నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ యాత్రలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు చాడ రఘునాథ్ రెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు .

ఆదివాసులపై బిఆర్ ఎస్ ది కపట ప్రేమ

తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

నవ తెలంగాణ - కాటారం

ఆదివాసులపై భారత రాష్ట్ర సమితి కపట ప్రేమ చూపిస్తుందని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ ఆరోపించారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలం నుండి ఆదివాసులకి ఒరగాపెట్టింది ఏమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అటవీ హక్కుల చట్ట ఉద్దేశాన్ని నీరుగార్చిందని, ప్రభుత్వం విద్య, వైద్యాన్ని దూరం చేస్తూ మళ్లీ గద్దెనెక్కే ప్రయత్నంలో ఆదివాసీల ఓట్లను కాజేసే ప్రయత్నంలో ఉందని గుర్తు చేశారు. ఆదివాసులను మనుషులు గా గుర్తించని ఈ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఓట్ల రాజకీయం చేస్తున్న ప్రభుత్వానికి ఆదివాసులు తగిన బుద్ధి చెప్పాలని రవీందర్ కోరారు.



క్రికెట్ ఫీవర్...

భారీ తెరల ఏర్పాటు

నవతెలంగాణ-మంగపేట

ఐసిసి మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2023లో భారత క్రికెట్ జట్టు ఫైనల్ కు వెళ్లడంతో మండల వ్యాప్తంగా ప్రజలకు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. ఇండియా ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగబోయే ఫైనల్ మాచ్ ను ఎలా వీక్షించాలనే అంశంపై గత రెండు రోజులు గా మల్లగుల్లాలు పడ్డా యువత ఆదివారం ఉదయం నుండే మాచ్ ను వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో మండల కేంద్రంలోని పొదుమూరుతో పాటు మేజర్ గ్రామ పంచాయతీ అయిన కమలాపురం బిల్ట్ కర్మాగారం ముందు పలువురు యువకులు స్టేడియం లో చూసిన అనుభూతిని పొందేలా ప్రోజెక్టర్ లతో భారీ తెరలను ఏర్పాటు చేసి జాతీయ జెండాలను చేతబూని భారత జట్టుకు మద్దతు పలుకుతూ సంబరాలు చేసుకున్నారు.

సీతక్క గెలుపు ఖాయం..

నాయకురాలు. ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా ఫాలోయింగ్ ఆమె ప్రత్యేకత. నక్సలైట్ జీవితం నుంచి జనజీవన స్రవంతిలోకి, ఆ తర్వాత చదువు, అనంతరం రాజకీయ అరంగేట్రం.. ఇవన్నీ సీతక్కను ప్రత్యేక వ్యక్తిగా నిలుపుతున్నాయి. ఇక రాజకీయ జీవితంలోనూ ఆమె తనదైన ముద్రవేస్తూ ముందుకు సాగుతున్నారన్న పేరుంది. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని కొండ, కోనల్లోని గిరిపుత్రులతో సైతం ప్రత్యక్షంగా మమేకమవుతుంటారామె. సాదకబాధకాలు తెలుసుకొని చేయగలిగిన సాయం చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా కరోనా ఆపత్కాలంలో ఆమె చేపట్టిన సహాయ కార్యక్రమాలు అందరిచేత ప్రశంసలు అందుకున్నాయి. అందుకే సీతక్క పార్టీలకు అతీతంగా విశిష్ఠ ఆదరణ కలిగివుంటారు. ఇదంతా ఇప్పుడెందుకు గుర్తుచేసుకోవాల్సిన వచ్చింది?. అసలు సందర్భం ఏంటి?. అని అనుకుంటున్నారా.. అయితే ఈ ప్రత్యేక కథనం చదవాల్సిందే.

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి పై పోటీలో, సీతక్క కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నారు. సీతక్క ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపు ఖాయమైందని ప్రజలు మేధావులు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. సీతక్క నామినేషన్ వేసిన రోజు, ములుగు జిల్లాల్లోని వివిధ మండలాల్లో ప్రచారం చేసుకున్న సందర్భాల్లో వేలాదిగా తరలి వచ్చిన జనమే దానికి నిదర్శనమని అంటున్నారు. సీతక్క ప్రచారానికి ఏ మండలానికి వెళ్లిన, ఏ ఊరు వెళ్ళినా, ఏ పల్లెకు వెళ్లిన బతుకమ్మలతో, పూల మాలలతో, కోలాటా



లతో ఘనంగా స్వాగతం పలుకుతూ, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పుట్టలు పగిలి చీమలు వచ్చినట్లుగా వేల సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ములుగులో కాంగ్రెస్ గెలుపు ఖాయం అయిందని చర్చించుకుంటున్నారు.

సీతక్క సీఎం కాండేట్..

“అవసరమైతే సీతక్క సీఎం” అంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇటివలే అభివర్ణించారు. దీనినిబట్టి సీతక్క ఇమేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ ఆమె ఎప్పుడూ ఒదిగి ఉంటారని తన తల్లిదండ్రులు భూపట్టాలు అందుకున్న తీరు ఒక ఉదాహరణ అని ప్రశంసలు వస్తున్నాయి. “తెల్లారి లేస్తే అవగాహన లేకుండా సీతక్క మామీదే విరుచుకుపడుతుంటారు.. కానీ ఆమె తల్లిదండ్రులకు పట్టాలు ఇచ్చింది మేమే” అని అధికార బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్న దానికంటే.. ఎమ్మెల్యే అయినా సీతక్క సాధారణ వ్యక్తిగానే ఉంటారని టాక్ ఎక్కువగా వినిపిస్తోంది. అందుకే సీతక్క చాలా స్పెషల్ అనిపించుకుంటున్నారు. అందుకే ములుగు నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో ప్రతి గల్లీలో పార్టీలకతీతంగా సీతక్కకు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామ గ్రామాన సీతక్కకు జేజేలు పలుకుతున్నారు.సీతక్క గెలుపు ఖాయం అయింది..?

గ్రామాల అభివృద్ధికి ఆరాటపడే ఏకైక నాయకుడు కేసీఆర్

ముఖ్యమంత్రి నాయకత్వాన్ని బలపరుస్తూ 30వ తారీకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన గణపురం మండలం కాకతీయులు ఏలిన ఆనవాళ్లు కాకతీయుల చేతుల నిర్మించబడిన ఘనప సముద్రం కోటగుళ్లు ఒక ప్రత్యేక గుర్తింపు. ఉందన్నారు. మొదటిసారి నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు గణపురం చెరువు పునరుద్ధరణ, కోటగుళ్ల సుందరికరణ కోసం ఎన్నో నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా రూపొందించడం జరిగిందన్నారు ఘనపురం మండల కేంద్రం అభివద్ధి కాంక్షిస్తూ నిధులను కేటాయించి ప్రత్యేక అభివద్ధి చేయడం జరిగిందన్నారు దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ మార్కెట్ గోదాములను రానున్న రోజుల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు వచ్చిన తరుణంలో నాయకులు చాలామంది వస్తారని, పనిచేసే నాయకుడకే పట్టం కట్టాలన్నారు. తెలంగాణ రాకముందు విద్యుత్ పరిస్థితి ఎలా ఉంది.. ఇప్పుడు విద్యుత్ పరిస్థితి ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష నా పార్టీ నాయకులకు కూడా రైతుబంధు పైసలు పడుతున్నాయా లేదా ఒకసారి వారే ఆలోచించుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలే కానీ నాయకులే కానీ రైతు బీమా అందిందా లేదా పెళ్లయితే కళ్యాణ లక్ష్మీ ద్వారా 100116-/లు వస్తున్నాయా లేదా , దావాఖానాలో డెలివరీ అయితే కేసీఆర్ కిట్టు వచ్చిందా లేదా ,వారి పిల్లలు గురుకుల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నారా లేదా ఆలోచించుకోవాలన్నారు. ఇన్ని జరుగుతున్నప్పటికీ ఇంకా అభివద్ధి జరగలేదనే నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి రైతుబంధు డబ్బులు వస్తున్నాయా లేవా ప్రజలు ప్రశ్నించాలన్నారు. గణపురం మండల ప్రజలు జెడ్పీటీసీగా దొరవారి సతీమణి ఏ రోజైనా మీ గ్రామాలకు వచ్చిందా అభివద్ధికి నిధులు కేటాయించిందా కనీస



మౌలిక వసతులు కల్పించిందా అన్నారు. ఒక్క పర్యాయం జడ్పీటీసిగా గెలిచి మూడుసార్లు ఎన్నికలకు పోటీ చేసేంత డబ్బులు ఎలా వచ్చాయో నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసు అన్నారు. రేషన్ బియ్యం అమ్ముకొని అడ్డదారిలో కాంట్రాక్టర్లను బెదిరిస్తూ వ్యాపారస్తులను బెదిరిస్తూ డబ్బు కూడా పెట్టుకునే నీలాంటి నాయకులు నన్ను విమర్శించే హక్కు లేదన్నారు నియోజవర్గ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని నిర్మిస్తే రాజకీయం చేస్తున్న దగుల్బాజీ నాయకుడు. అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన సాయిబాబా ఆలయ మందిరానికి విరాళం పేరుతో పది లక్షల సొమ్మును కాజేసిన నువ్వు నా గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ముఖ్యమంత్రి గతం కంటే 100 రెట్లు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని కుల సంఘాలకు భూమిని కేటాయించుతూ భూమితో పాటుగా నిధులను కూడా కేటాయించి వారి ఆత్మ గౌరవ భవనాలకు ఈరోజు ఆజ్యం పోయడం జరిగిందన్నారు. భూపాలపల్లి ఈరోజు జిల్లా కేంద్రంగా ఏర్పడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ నాయకులు పాల్గొన్నారు.



అతిరథ మహారధుల పర్యటనలతో

వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అతిరథ మహారథులు ప్రచారం చేస్తుండడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఇప్పటికే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాతోపాటు ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తదితరులు జిల్లాలో జరిగిన బహిరంగసభల్లో ప్రసంగించి ఆయా పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాల్సిందిగా జిల్లావాసులకు పిలుపునిచ్చారు. దీంతో ప్రచారం పతాకస్థాయికి చేరింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన బిజెపి బహిరంగసభలో అమిత్‌షా పాల్గొన్నారు. ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ తొలుత ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల్లో పర్యటించారు. తాజాగా నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పాదయాత్ర చేసి కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. వరంగల్ పశ్చిమలో మంత్రి కేటీఆర్ బహిరంగసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చినరోజునే జరిగింది. పాలకుర్తి, జనగామ, పరకాల, నర్సంపేట నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రచారం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించడంతో ఆ నియోజకవర్గంలో రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. అతిరథ మహారథుల పర్యటనలతో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక నేతల పర్యటనలతో రాజకీయాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ తొలుత ములుగు నియోజకవర్గంలోని పాలంపేట నుండి రామాంజాపూర్ వరకు పాదయాత్ర చేసి బహిరంగసభలో ప్రసంగించారు. అనంతరం చెల్పూరు నుండి భూపాలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి భూపాలపల్లిలో సింగరేణి కార్మికులతో ముచ్చటించి బహిరంగసభలో ప్రసంగించారు. రెండో విడతలో నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ పర్యటించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో జనగామతోపాటు చేర్యాలలో, పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో, నర్సంపేట, పరకాల నియోజకవర్గాల్లో పర్యటించి కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. మంత్రి కేటీఆర్ తొలిదశలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజే పర్యటించారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. దీంతో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల నేతలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలతో ప్రచారాన్ని పెంచాయి.

కాంగ్రెస్ ప్రచారంలో కర్నాటక నేతలు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి కర్నాటక రాష్ట్ర నేతలు తరుచూ వస్తున్నారు. కర్నాటక రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దీపక్ గుండురావు, బీదర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సంజయ్ జాగీర్దార్‌లు ప్రచారం చేశారు. జాగీర్దార్ ఇక్కడే మకాం వేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. పలువురు ఎఐసిసి నేతలు సైతం హన్మకొండలోనే మకాం వేసి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7 శాసనసభా స్థానాల్లో ప్రచారం చేస్తున్నారు. వరంగల్ పార్లమెంటు ఇన్‌ఛార్జి రవీందర్‌రావు దాళ్వి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు శోభారాణి ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. ఎఐసిసి నేత డాలీశర్మ సైతం తరుచూ జిల్లాలో పర్యటిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
3
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ గెలుపుతోనే

పరకాల అభివృద్ధి సాధ్యం: కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి

నవతెలంగాణ-గీసుకొండ

పరకాలలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ పార్టీతో పరకాల అభివృద్ధి శూన్యమని రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు, మండలంలోని చందర్‌పెల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ ఆకుల స్రవంతి-రుద్ర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పరకాల అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి తన నివాసంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ



బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, పరకాలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్, ఉప సర్పంచ్ వేణు, మాజీ సర్పంచ్ సాంబయ్య, వినోద్ కుమార్, మహేందర్, గణేష్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ నిరసన

కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి

చితకబాదడంతో సీఐతో వాగ్వాదం

నవతెలంగాణ-మట్టెవాడ/వరంగల్



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి కొండ సురేఖ ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్‌తో వాగ్వాదానికి దిగారు. వరంగల్ నగరంలోని 12వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి చితకబాదిన ఇంతేజార్‌గంజ్ పోలీసుల వ్యవహార శైలికి నిరసనగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖ ఆదివారం పోలీస్ స్టేషన్ వద్ద కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ పోలీసులు అధికార పార్టీ ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహరించడం ఏంటని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌ను గట్టిగా నిలదీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అపహాస్యం చేస్తున్నాడని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ తాను ఇంకా ఎమ్మెల్యేగా అధికార దర్పంతో ఆదేశిస్తుంటే పోలీసులు పాటించడం సిగ్గుచేటన్నారు. తనకు తొత్తులుగా ఉండేందుకే సీఐ శ్రీనివాస్‌ను మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నుండి ఇంతేజార్ గంజ్ కు తెప్పించుకున్నట్లు ఈ విషయంలో ఎలక్షన్ కమిషన్ స్పందించాలని కోరారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసిన సీఐని అదే నియోజకవర్గంలో మరో పోలీస్ స్టేషన్‌లో పోస్టింగ్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని ఆమె ప్రశ్నించారు. తూర్పు ఎమ్మెల్యేకు ఎన్నికలలో లబ్ది చేకూర్చేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి వారిని భయాందోళనకు గురిచేస్తున్నారని దీనిపై ఎలక్షన్ అధికారులకు, పోలీస్ బాస్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే నరేందర్ తన పిచ్చి చేష్టలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చూపించరాదని ఆమె హెచ్చరించారు. మాజీ మంత్రి కొండ సురేఖకు మద్దతుగా పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం: వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి



సొంత గూటికి చేరిన కార్పొరేటర్ తూర్పాటి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పోరాడి సాధించుకున్న తెలంగాణ సమగ్రాభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల ఎస్ఆర్‌నగర్, సుందరయ్యనగర్, ఎన్టీఆర్‌నగర్ రెడ్డిపాలెంతో పాటు పలుకాలనీలలో ఆదివారం వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు, ఆరూరి రమేష్‌కు డప్పు చప్పుళ్ళు కోలాటాలు బతకమ్మలు, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ 14వ డివిజన్ అభివృద్ధికి కేటాయించిన నిధులు జరిగిన అభివృద్ధి పనులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దన్నారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆచరణకు సాధ్యంగాని హామీలు ఇస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు డిపాజిట్ రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అంటే పార్టీ కాదు ఒక కుటుంబమని, అలాంటి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో విడగొట్టాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా శనివారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి పార్టీ మారిన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన-సారయ్య దంపతులు తిరిగి ఆదివారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో సొంత గూటికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచనసారయ్య, ఎన్నికల ఇంచార్జ్ ఊకంటి వనంరెడ్డి, రైతుబంధు జిల్లా కన్వీనర్ ఎల్లావుల లలిత యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సీనియర్ నాయకులు గుండ్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, నాగరోయిన మాధవి, పసులాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, జంగం రాజు, సౌరం కళ్యాణ్, తూర్పాటి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు: కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్/హనుమకొండ

పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు, ప్రపంచ స్థితిగతు లను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఆదివారం ఉదయం వరంగల్, హన్మకొండ జిల్లా ఎన్నికల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ లో యువ ఓటర్లను చైతన్యవంతం చేస్తూ క్రికెట్ పోటీలను నిర్వహిం చారు.వరంగల్ వారి వర్స్ వర్సెస్ హన్మకొండ హంటర్స్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను వరంగల్, హన్మకొండ కలెక్టర్లు పి ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, సీపీ అంబరీష్ కిషోర్ ఝా, వరంగల్, హన్మకొండ జిల్లాల ఎన్నికల సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు డాక్టర్ హెచ్ఎన్ గోపాలకృష్ణ, రాజేష్ కుమార్, అమిత్ ప్రతాప్ సింగ్, తోగాకర్, వరంగల్ మహా నగర పాలక సంస్థ కమి షనర్ రిజ్వాన్ భాషా షేక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లు ప్రారంభించి క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈసంద ర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని అన్నారు. భారత ప్రజా స్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్త వ్యాన్ని గుర్తించి



ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని చెప్పారు.యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజున ఓటు హక్కు కలిగిన ఓటర్లను ఓటు వేసే విధంగా యువ ఓటర్లు చైతన్యవంతం చేయాలన్నారు. ఈసందర్భంగా ఈ నెల 30వ తేదీన ఓటు ఖచ్చితంగా వేస్తామని చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఉత్సాహంగా స్వీప్ కప్

జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సా హంగా సాగాయి. యువ ఓటర్లైన క్రీడాకారులతో పాటు అధికారులు పాల్గొని క్రికెట్ ఆడి ఉత్సా హాన్ని రెట్టింపు చేశారు. స్వీప్ కప్ లో భాగంగా వరంగల్ వారియర్స్ వర్సెస్ హనుమకొండ హంట ర్స్ జట్ల మధ్య జరిగిన



మ్యాచ్‌లో హనుమకొండ హంటర్స్ జట్టు విజయం సాధించిందన్నారు. పది ఓవర్ల మ్యాచ్లో మూడు పరుగులతో వరంగల్ వారియర్స్ జట్టుపై హనుమ కొండ హంటర్ జట్టు గెలుపొందింది, ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ చేసి హనుమకొండ హంటర్స్ జట్టు 10 ఓవర్లలో 86 పరుగులు చేయగా, వరంగల్ జట్టు 10 ఓవర్లలో 83 పరుగులు చేసిందని, ఈమ్యాచ్ లో హనుమకొండ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీ లకులు రాహుల్ పంజాబ్ రావు గవాండే 26 బంతులలో 45 పరుగులను చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచారు. గెలుపొందిన జట్టుకు ట్రోఫీని బహూ కరించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, జిల్లా పరిశ్రమల అధికారి లు నర్సింహా మూర్తి, హరిప్రసాద్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధి కారిణి భాగ్యలక్ష్మిజెడ్పి సీఈఓ రామి రెడ్డి, స్పోర్ట్స్ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజును

భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మండల, గ్రామ, ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పది సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని రెండు ఎకరాల భూమి లేనివారు రెండు వేల ఎకరాల భూ అధిపతి ఎలా అయ్యాడు. ప్రతి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడి ప్రతి ఒక్కరికి చేరాల్సిన ప్రభుత్వ పథకాలను గడిలో కూర్చొని ప్రభుత్వ అధికారుల చేతిలో ఉండాల్సిన ఫైళ్లను కేవలం బీఆర్ఎస్ పార్టీ బడా నాయకులకు మాత్రమే పథకాలను వర్తింపజేసారు. ఎలక్షన్లల్లో అక్రమంగా సంపాదించిన సొమ్మును బయటకు తీసి ఇతర పార్టీల నాయకులను బేరసాలతో కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇది గమనించిన వ్యాపారస్తులు, కర్షకులు, కార్మికులు రోజువారి వేతన జీవులు సబండవర్గల ప్రజలు కె ఆర్ నాగరాజు చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కంకణ బద్ధులైనారన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు రాయపురం సాంబయ్య, పీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రావుల రవికుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకరసాంబయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండలనాయకులు తాళ్లపల్లి వెంకట నారాయణగౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు తమ్మడపల్లి సుమన్, భీమ్‌రెడ్డి రాజిరెడ్డి బరిగెల భాస్కర్, గద్దం సాయిబాబా, యూత్ నాయకులు బరిగెల భరత్, గ్రామ నాయకులు తీగల రామస్వగౌడ్, బొల్లెపల్లి సంపత్, బొల్లెపల్లి రఘువర్మ, పల్లకొండ రమేష్, గద్దం శ్రీనివాస్, అవునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అరూరి రమేష్‌కు లక్ష ఓట్ల మెజార్టీ ఖాయం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఈఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపు తథ్యమని మండలంలోని గోరుగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధి లోని జగ్గు తండాలో ప్రచారం జోరుగా నిర్వహించారు. రమేష్ హ్యాట్రిక్ విజయం కోసం లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించడం కోసం ఇంటింటా ప్రచారం చేయడంతో పాటు పత్తి చేనులలో రైతులను కలిసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కమల, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య రవి, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, తూర్పు తండా సర్పంచ్ బానోత్ విజయ, రవి, మాజీ ఎంపీపీ రంగు రజిత, మహిళ అధ్యక్షురాలు విజయ, శనిగరం శశిరేఖ,



గుగులోత్ తండా ఉప సర్పంచ్ అన్నమయ్య, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ముంజాల కుంట తండాలో సర్పంచ్ రవీందర్‌నాయక్, కల్లెడలో రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరూరికి ముదిరాజ్‌ల సంపూర్ణ మద్దతు

మండలం లోని కొంకపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కు హన్మకొండ లోని ప్రశాంత్ నగర్‌లో అరూరి రమేష్ నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి వారి



సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈసందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఆరూరి విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు యుగేందర్‌రావు, ఎంపిటిసి మోహన్‌రావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గయ్య, ఉపాధ్యక్షులు రాజు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరూరి గెలుపుకోసం కృషి చేస్తాం: చింత నెక్కొండ నాయకులు

వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరూరి రమేష్ విజయం కోసం కృషి చేస్తామని ఆదివారం హనుమకొండ లోని రమేష్ నివాసంలో ఆయన కుమారుడు విశాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈకార్య కమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, ఉపాధ్యక్షుడు తాళ్ల యాకూబ్, మాజీ ఎంపిటిసి దబ్బెట యాలాద్రి, నాయకులు రత్నం, బోసు, భాస్కర్, చిరంజీవి, దబ్బేట యాకూబ్, శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేవూరి గెలుపుకై ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ- నడికుడ



మండలంలోని పలు గ్రామాల్లో నడికూడ, నర్సక్క పల్లి, అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వర్లపల్లి, ధర్మారం, సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి, గడప గడపకు తిరుగుతూ మహిళలను, యువతను, వృద్ధులను, రైతులను బిఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి కూతురు శ్వేత, చెల్లెలు కరుణ, కోడలు, కవిత, రాధిక కలిసి ప్రజలను కోరారు. ప్రజలంతా కాంగ్రెస్ కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, నడికూడా మహిళా విభాగం అధ్యక్షురాలు భోగం కమల, నర్సక్కపల్లె ఎంపీటీసీ బుర్ర దీప, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, తలగంప రాజు, కిషన్ సెల్ అధ్యక్షుడు సాంబరెడ్డి , నాగూర్ల శ్రీను,ఆవుల సుమన్, పాడి వివేక్‌రెడ్డి, రవి, ముంజ విజేందర్, బుర్ర సురేందర్, మల్లేశం, నడికూడ మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు కోడేపాక ప్రశాంత్, కోడెపాక సదయ్య, బండారి మల్లికార్జున్, కోడెపాక ప్రమోద్ కొడెపాక కిషన్, కోడెపాక స్వామి, సన్నీ, భరత్, రాకేష్, గడ్డం నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పరకాలకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాక

నవతెలంగాణ-పరకాల

ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గంలో సోమవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మధ్యాహ్నం పరకాల పట్టణంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. కాంగ్రెస్ శ్రేణులు సభను విజయవంతం చేయాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరిప్రకాష్ రెడ్డి కోరారు. సభ స్థలాన్ని పరిశీలించిన వారిలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల ఏసిపి కిషోర్ కుమార్, పరకాల సీఐ వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం
ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి. సాదిక్, హనుమకొండ పట్టణ అధ్యక్షుడు సిరికొండ భిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, ఎలక్ట్రీషియన్ కార్మికుల సంఘం అధ్యక్షుడు జాక్సన్‌లు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. అందుకోసం ఈనెల 20వ తేది సోమవారం(నేడు) కార్మికులు పనులు బంద్ చేసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల కోసం 18,000 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు దాస్యం వినయ్ భాస్కర్ ఇప్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా చనిపోయిన కొన్ని వందల మంది కార్మికులకు ఆర్థిక సాయం చేశారని, 14 రంగాల కార్మికులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివకుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు, విశ్వబ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షుడు నారాయణగిరి రాజు, సెంట్రింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు కల్వచర్ల రమేష్, ప్లంబింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు కొప్పుల కృష్ణయ్య, పాల్ సీలింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు రాజు ప్రసాద్, వడ్డెర మట్టి కార్మికుల సంఘం అధ్యక్షుడు కుంచం వెంకటేశ్వర్లు, స్లాబ్ లిఫ్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, తాపీమేస్త్రీల సంఘం అధ్యక్షుడు కందుకూరి రాజయ్య, మార్బుల్ సంఘం అధ్యక్షుడు రఫీ, పెయింటింగ్స్ కార్మికుల సంఘం అధ్యక్షుడు సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వద్దులకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు ఇంటి కాడనే ఓటింగ్ వేయచ్చు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో ఈనెల 21, 22, 23 తేదీల్లో హోమ్ ఓటింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫారం-12డి ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులకు హోం ఓటింగ్ ద్వారా ఓటు వేసుకునే విధంగా ఎలక్షన్ కమిషన్ సదుపాయాన్ని కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 363 మంది దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వద్ధులు ఓటర్లుగా ఉన్నారని, అదేవిధంగా పరకాల నియోజకవర్గంలో 302 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 21, 22,23 తేదీల్లో హోమ్ ఓటింగ్ ద్వారా దివ్యాంగులు, 80 ఏళ్ళ వయసు పైబడిన వద్దులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఓటింగ్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల నుండి ఓట్లను ఎన్నికల అధికారులు, సిబ్బంది స్వీకరిస్తారని తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇందుకు సహకరించాలని కోరారు. సీడీసీ, పాలిటెక్నిక్ లలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఫామ్ 12 కి దరఖాస్తు చేసుకుని ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సంబందించిన హనుమకొండ లో గల సీడీసీలో రెండు ఫెసిలిటేషన్ సెంటర్లను, పరకాల నియోజకవర్గానికి సంబంధించి పరకాల పాలిటెక్నిక్ కాలేజీలో రెండు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వేసుకునే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెల్లడించారు.

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్



ఎమ్మెల్యే చల్లా ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-పరకాల

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం నందు 1, 12, 14, 15, 22 వ వార్డు ల్లో సాయంత్రం పరకాల విలీన గ్రామాలైన సీతారాంపురం, రాజిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే దళిత గిరిజన వ్యతిరేకి పార్టీని, బీఆర్ఎస్ అంటేనే దళిత గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అని అన్నారు. అందుకే గిరిజనులు తమను తామే పాలించుకోవాలని సదుద్దేశ్యంతో తాండలను పంచాయితీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని, గిరిజనుల అంటే అంత ప్రేమ ఉంటే అరవై ఏండ్లలో నలబై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తాండలను పంచాయితీలుగా ఎందుకు చేయలేదో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలన్నారు. అన్నారు. దశాబ్ధాలుగా ఉన్న పోడు భూముల పట్టా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు.వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైన దళితులకు పది పైసలు ఇచ్చిందా అన్నారు. దేశంలోనే కాదు ప్రపంచంలోనే తొలిసారిగా తెలంగాణలో దళితులకు దళితబంధు కింద రూ.పది లక్షలు, మైనార్టీలకు మైనార్టీ బంధు కింద రూ.లక్ష బీసీలకు బీసీబంధు కింద రూ.లక్ష ఎలాంటి వడ్డీలేకుండా ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని తెలిపారు. ముదిరాజ్‌లకు చేపపిల్లల పంపిణీ, నేతన్న గీతన్నలకు రూ.ఐదు లక్షల బీమాతో పాటు నెలకు ఆసరా రెండు వేల రూపాయలు ఇస్తుంది. బీఆర్ఎస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్లలో కాంగ్రెస్ ఇచ్చిందిదా, పదివేల ఉద్యోగాలు అయితే తెలంగాణ ఏర్పడిన పదేండ్లలోనే లక్ష అరవై వేల సర్కారు కొలువులిచ్చింది మెగా టెక్స్ టైల్ ద్వారా యువతకు ఉపాధి లభిస్తుందని రానున్న రోజుల్లో లక్షల ఉద్యోగాలు వస్తాయని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, విద్యుత్ లేక సబ్ స్టేషన్ల దగ్గర రైతుల ధర్నాలు, తాగునీటి కోసం ఇదే పరకాలలో ఆడబిడ్డలు ఖాళీ బిందెలతో ధర్నాలు రాస్తోరోకోలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సహకారాన్ని అందించండి.. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం: ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర

నవతెలంగాణ-ధర్మసాగర్

ఈఒక్కసారి మీ సహకారాన్ని అందించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు అన్ని వర్గాలవారు ముందుకు రావాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని బంజరుపెల్లి గ్రామంలో ముత్తిరెడ్డి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొని మాట్లాడారు. స్థానిక మాదిగ బిడ్డనైన నేను ఈనియోజకవర్గంలో పోటీ చేసే అర్హత పూర్తి స్థాయిలో నాకే ఉందన్నారు. అన్నిశాఖల్లో మంత్రి వర్గంలో పనిచేసిన కడియం శ్రీహరి అప్పుడు చేయని



అభివృద్ధి నేడు ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న దళిత నాయకులు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, రెడ్డి వర్గ నాయకులు తమపూర్తి మద్దతును ప్రకటించాలని కోరారు. ఒకప్పుడు రెడ్డిలు, బీసీ కులస్తులు, మైనార్టీలు, మాదిగలు ఒక కుటుంబంగా ఆర్థికంగా ఒకరికొకరు సహకారం చేసుకుంటూ ఎంతగానో ఆదుకునే వారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు నన్ను అవహేళన చేస్తున్న కడియం శ్రీహరికి తగిన బుద్ధి చెప్పేందుకు మీపూర్తి మద్దతు ఇవ్వాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు అమతరావు, లింగాల జగదీశ్వర్ రెడ్డి, కీసర దిలీప్‌రెడ్డి, మలికిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, భాస్కర్ రెడ్డి, అనిల్ రెడ్డి, మారపాక రవి, మహేందర్, బొడ్డు లెనిన్, కొలిపాక దుర్గయ్య, సదా నందం, రావుల భూపాల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





రజక సంఘం మద్దతు బీఆర్ఎస్‌కే

కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్, ఫ్రెండ్స్ యూత్ యువకులు బీఆర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-నడికుడ

మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన తిప్పర్తి రఘుపతి రెడ్డి, చెలుక్కు బుచ్చిరెడ్డి (ఉప సర్పంచ్, (గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు), రాయపర్తి గ్రామానికి చెందిన రజక సంఘం వారు బీఆర్ఎస్ పార్టీ కి మద్దతు తెలుపుతూ పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అలాగే ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ చెందిన యూత్ సభ్యులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ పార్టీ లో చేరిన వారిలో అల్లె నాగరాజు, రాయరాకుల శ్రీకాంత్, రాకేష్, మహేష్, రాజ్ కుమార్, రాంనారాయణ, రాజు, హరిక్రిష్ణ, కార్తిక్, సందీప్, రజినీకాంత్ లను ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలు తప్ప చేతల ప్రభుత్వం కాదని, 60 ఏండ్ల పాలనలో చేసింది ఏమి లేదన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించిన నాయకుడు కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గం ఎదగాలని కోరుకునే నేత కేసీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, రానున్న ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీ విజయం సాధించబోతుందన్నారు. పార్టీ లో చేరిన వారు ముక్కెర మొగిలి, ముక్కెర రవి, మాడిశెట్టి శోభన్‌లు ఉన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




నాయిని రాజేందర్‌రెడ్డికి రేడియోగ్రాఫర్స్ ఎంప్లాయస్ యూనియన్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రాఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అరికెల సుమన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ప్రైవేటే హాస్పిటల్స్, క్లీనిక్స్‌లో పనిచేస్తున్న అన్ని డిపార్టుమెంట్లకు సంభందించిన అందరు ఉద్యోగులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా ఎలాంటి జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, రెండు ప్రభుత్వాలు కూడా వీరని నిర్లక్ష్యం చేశాయని వీరి సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షుడు అరికెల సుమన్, గౌరవ అధ్యక్షుడు జి.రాజు ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకట్, సలహాదారు పి. కీర్తి తేజా రెడ్డి, కోశాధికారి జి.శ్రవణ్, జాయింట్ సెక్రటరీ టి.జయరాజు, మీడియా ఇంచార్జి ఎస్.శోభన్ బాబు, ప్రోగ్రాం కన్వినర్ పి.శ్రికత్, మరియు సభ్యులు సిహెచ్, అశోక్, ఇ.రాజు, ఎం.డి.మంజూర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో నాయిని గెలుపు ఖాయం



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ ఇంచార్జ్, డాక్టర్ రామకృష్ణ డివిజన్ అధ్యక్షులు సుధాకర్ ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహి ంచారు. ప్రచారం లో ఇంచార్జి డాక్టర్ రామకృష్ణ మాట్లా డుతూ మంచి సౌమ్యుడు ఎల్లపుడు అందరికి అందు బాటులో వుండే నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి అని అన్నారు. హనంకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని నాయిని ని ఆశీర్వధించి అంబేద్కర్ ఇచ్చిన ఓటు ను పేద ప్రజలను ఆదుకునే కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వధించి ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మేరీ జాషువా, విజయ్, రవీందర్, జేకే లలిత, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన షాడ తిరుపతి అక్రమ మద్యం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. సుమారు రూ. 26వేల మద్యం బాటిళ్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ భాస్కర్ రావు తెలిపారు. తనిఖీల్లో ఎస్సై నరేష్, కానిస్టేబుళ్లు శ్రీనివాస రావు, దస్తగిరి, రాంబాబు పాల్గొన్నారు.





కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. ఆదివారం మండలంలోని చాగల్ శివారు శివారెడ్డి పల్లిలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నియోజక వర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పని తీరు, 9యేండ్ల అభివృద్ధి పట్ల బీఆర్ఎస్‌కు గ్రామాల్లో అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు లక్ష మంది హాజరవుతారని తెలిపారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు మరొక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని ఆరు గ్యారెంటీలను తెలంగాణాలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోనగిరి ఆరోగ్యం, రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, నియోజక వర్గ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఆకుల కుమార్, నాగరబోయిన యాదగిరి, సింగపురం జగన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, తెల్లాకుల రామక్రిష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం

- సీపీఎం నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఎం అని జనగామ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బండ నాగారం, కేసిరెడ్డిపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ అని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షత వహించగా సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా నియోజకవర్గాన్ని అత్యంత వెనుకబాటుకు గురి చేశారని అన్నారు. గత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ ప్రాంతంలో భూ కబ్జాలు చేస్తూ పేదల భూములను ఆక్రమిస్తూ పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ అభ్యర్థి కోట్లకు పడగెత్తి కోట్ల రూపాయలను కుమ్మరించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రయత్నాలకు జనగామ ప్రజలు లొంగిపోరన్నారు. జనగామ గడ్డ అత్యంత చైతన్యం కలిగిన గడ్డ అని వారు ఉన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ తొమ్మిదిన్నర ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా ధనాన్ని లూటి చేస్తున్నారని రాష్ట్రంలో దళితులకు మూడు ఎకరాల భూమిని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, రైతు రుణమాఫీ లాంటి అనేక హామీలు ఏమాత్రం అమలు చేయలేదని పైగా మళ్లీ అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి పోటీ చేస్తున్నవారు ఎవరూ జనగామ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై పోరాడిన వారు కాదని కేవలం ఓట్ల కోసమే వచ్చి ధన బలంతో ఓట్లు కొని గెలవాలని చూస్తున్నారని అలాంటి వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బచ్చన్నపేట మండలంలో డబల్ బెడ్ రూమ్‌లో ఇచ్చిన దాఖలు లేవన్నారు. గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్‌లో ఇండ్ల నిర్మాణం పూర్తి అయినా వాటిని అర్హులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో సీపీఎం రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, వృత్తిదారుల వ్యాపార, వాణిజ్య అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం చేర్యాల డివిజన్ కావాలని అనేక ఉద్యమాలు నిర్మించిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో సీపీఎం పార్టీని గెలిపించడం ద్వారా శాసనసభకు ప్రశ్నించే గొంతుకను పంపించాలని అప్పుడు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో సహితం అలిపెరుగని పోరాటం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచారంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు బండకింది బాల్ నారాయణ, రామగళ్ళ అశోక్, అన్నాబోయిన రాజు, తాడూరి వెంకటవ్వ, పొన్నాల రాజవ్వ, అన్యబోయిన రాములు, చొక్కామ్ సులోచన, బుర్రి సుధాకర్, తాడెం రాములు, బలేనంగాల బాల రాములు, కంత్రి ఐలయ్య, మణి ఇంజ ఎల్లయ్య, ఈమ్మడి బుచ్చిరెడ్డి, నర్సింలు, యకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కలపెల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

రఘునాదపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నియోజకవర్గ స్థాయి మండల కార్యకర్తలసమావేశం పార్టీ మండల కార్యదర్శి కావాటి. యాదగిరి అధ్యక్షతన జరిగినసమావేశనికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపెళ్ళి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రభుత్వరంగ సంవస్థలను కారుచౌకగా కార్పొరేట్ పెట్టుబడి దారులకు అమ్మేసి తెలంగాణలో ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేస్తున్నా బీజేపీని ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీలను నెరవేర్చకుండా ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను ఇష్టమొచ్చిన రితిలో మభ్యపెడుతున్నడాని ఇదంతా కాల గర్భంలో కలసిపోవడానికే తప్పా బతికి బట్ట గట్టెదనికి కాదని అన్నారు. కేసీఆర్ మళ్ళీ గెలిస్తే రాష్ట్రంలో మళ్ళీ నిజాం అరచక పాలనా మొదలవుతుందని ప్రజలు గమనించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు తగిన స్థాయిలో ఓటుతో బుద్ధిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, పాతురి సుగుణమ్మ, ఆది సాయన్న, నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్, మద్దెల ఎల్లేశ్, మునిగల భిక్షపతి, పైసా రాములు, తోట రమేష్, బట్టు మల్లయ్య, రావుల సదానందం, గడ్డమీది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో కోరం కనకయ్య విస్తృత ప్రచారం

బానోత్ రవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే రాష్ట్రంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. మండలంలోని పుల్లూరు, బీఆర్ఎస్‌తండా, రాజుతండా, చిన్న బంజర, గోపాలపురం,పినిరెడ్డిగూడెం, కోట్యానాయక్ తండ,పోచారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాలలో మహిళలు,పార్టీ శ్రేణులు కనకయ్య కు హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామని చెప్పారు. గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు,ప్రజలు చూపిస్తున్న అధరణనుచూస్తే రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేద నాయక పురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 40 కుటుంబాలు కనకయ్య సమక్షంలో కాంగ్రెస్



పార్టీ లో చేరారు. మండల పరిధిలోని బిఆర్ఎస్ తండాలో ప్రముఖ కాంట్రాక్టర్ బానోత్ రవి నాయకత్వంలో ఉప సర్పంచ్ నందు రాం, వార్డు సభ్యులతో సహ 50 మంది కుటుంబాలు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కనకయ్య పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్,సర్పంచ్ లు బి.ప్రవళ్లిక, ఎ.బాన్సిలాల్,ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్.వెంకటరెడ్డి,జి.వెంకటరెడ్డి, బి.సురేష్, జె.సోబ్యి, బి. హతిరాం, జె.రమేష్, నాగరాజు,ఐ.వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గార్ల

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్‌ని అధికారంలోకి తీసుక వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని బాలాజీ తండా సర్పంచ్ రత్నావత్ శంకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ నుండి అ గ్రామానికి చెందిన 50 మంది ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌ని మూడవ సారి అధికారంలోకి తీసుక వచ్చేందుకు పార్టీలోకి రావడం శుభపరిణామన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ వీరన్న, వార్డు సభ్యులు సురేష్, కో మల, శంకర్, మాజీ సర్పంచ్ మంగ్యీ,ఉప సర్పంచ్ శంకర్, నాయకులు పంతుల్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని నెల్లుట్ల గ్రామంలో 217 బూత్‌లో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, లింగాల ఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని, రేపు స్టేషన్‌ఘణపూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొనాలని గడప గడకు వెళ్లి మహిళలకు బొట్టు పెట్టుకుంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ సభ్యులు, మహిళ నాయకురాలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి తొత్తుగా బీఆర్ఎస్ : తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-బచ్చన్నపేట

బిజెపికి తొత్తుగా బీఆర్ఎస్‌అని తీన్మార్ మల్లన్న దయాబట్టారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బిజెపికి తొత్తుగా ఉండడంతోనే ఇక్కడ ఇంత అవినీతికి పాల్పడిన కూడా కేంద్రంలోని నిఘా సంస్థలు జోక్యం చేయకపోవడం విడ్డూరమన్నారు. ఎప్పుడైనా బిజెపికి బీఆర్ఎస్ వత్తాసు పలుకుతుండడంతోనే వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని అవినీతి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే చోటు చేసుకుందన్నారు. ఈనెల 30న జరిగే రాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొంద పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈ నియోజకవర్గంలోని భూములను కబ్జా చేసినప్పటికీ తిరిగి ఆర్టీసీని దోచుకోవయ్యా అన్నట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయనకు ఆర్టీసీ చైర్మన్ పదవి అప్పజెప్పారన్నారు. ఇప్పటికైనా ఈ నియోజకవర్గ ప్రజలు మాయమాటలకు లొంగిపోకుండా ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో చిన్న దొంగ పోయి పెద్ద దొంగ రూపంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి వస్తున్నాడన్నారు. ఈనియోజకవర్గంలోని అవ్వ, అయ్యా, అక్క, చెల్లి ఉద్యోగ, నిరుద్యోగులు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న బీఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం పది రోజులే ఉన్నదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను ప్రజలకు వివరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేద మధ్యతరగతి కుటుంబాలకు అందరి ద్రాక్షగా ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ నియోజకవర్గంలో కొమ్మూరు ప్రతాప్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరి వెంట నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి, జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుల్ను తుప్పతి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి, నాయకులు బాలకిషన్ గౌడ్, వార్డ్ మెంబర్లు, కోడూరు మహాత్మాచారి, గోలి బుచ్చిరాజు, మండల ఉపాధ్యక్షులు దాచేపల్లిల రాజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా కాలేరు శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కాలేరు శ్రీనివాస్‌ను మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా తెలంగాణ ప్రభుత్వం నియమించింది. సంబంధిత ఉత్తర్వులను కాలేరు శ్రీనివాస్ ఇటీవల అందుకున్నారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా కాలేరు శ్రీనివాస్ మీడియాతో ఆదివారం మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదిగా నిరంతరం పాల్గొని తోటి ఉద్యమకారులతో మమేకమై తెలంగాణ సాధన కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా నియమించింది. ఈ సందర్భంగా తన ఎంపికకు సహకరించిన ప్రముఖులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం

సీపీఐ ఇంటింటికి ప్రచారం..!

నవతెలంగాణ-మరిపెడ



సీపీఐ బలపరిచిన డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్‌ను గెలిపించాలని కోరుతూ మరిపెడ మండల కేంద్రంలో ఆదివారం మందుల బజారులో సీపీఐ పార్టీ నేతలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతికర, అహంకారపూరిత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి, రెడ్యానాయక్‌ను ఓడించాలని కోరారు. తన అనుచరుల ఆగడాలతో ప్రజలు విసిగి వేసారి పోయారని ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,మండల కార్యదర్శి మారగాని బాల కృష్ణ, పట్టణ నాయకులు అబ్దుల్ రషీద్, కరణం రాజన్న ,కన్నె వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపుకై ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ సిపిఐ (ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని జగ్గు తండ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, సంత బజారు, సినిమా హాల్ బజారు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతి రావు, సిఐటియు నాయకులు వెన్ను మోహన్, గుర్రం రామయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి నిడికొండ చంటి, పార్టీ కార్యకర్తలు చిన్న మారయ్య, జుజ్జూరి శ్రీను, శ్యాంసుందర్, నిడికొండ వెంకటేశ్వరరావు, బొబ్బిలి, గంజాయి గోపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కనకయ్య గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కై కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు సుధాకర్ నాయక్, భూక్య రవి నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కోరం కనకయ్య గెలుపు కోసం అందరూ కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించాలని, కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడపాలని చూస్తున్నారని, గిరిజన జాతికి పెద్ద పీట వేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అందరికీ సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని, కోరం కనకయ్య చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివాజీ నాయక్, ఎర్రుపోతుల మధుకర్ రాజు, అభిరాం నాయక్, విక్రమ్ నాయక్, మంగీలాల్ నాయక్, సురేష్ నాయక్, మోహన్ నాయక్, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్స్ కాంగ్రెస్‌లో చేరిక...

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు వార్డు మెంబర్స్ ఆదివారం కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో 6వ వార్డు ఈసం నాగేష్, 7వ వార్డు పొదేం వసంత గోవింద్, 3వ వార్డు సూరబోయిన శ్రీను, 10వ వార్డు ఇస్లావత్ పద్మ వీరన్న, 5వ వార్డు ధారావత్ బాలు ఉన్నారు.

ఎర్రబెల్లి గెలుపే లక్ష్యంగా ప్రచారం

- ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్ రావు కోరారు. ఆదివారం తొర్రూరు మున్సిపాలిటీ 13వ వార్డులో దయన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ కౌన్సిలర్ గుగులోతు శంకర్, వార్డు అధ్యక్షులు గుంజి రవి, ధరావత్ దేవి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2వ విడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 101-డోర్నకల్ నియోజకవర్గం, 102- మహబూబాబాద్ నియోజకవర్గాలలో జరుగునున్న ఎన్నికల సందర్భంగా ఈవిఎంలు, వివిఫ్యాట్‌లకు 2వవిడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఆదివారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఇరా సింఘాల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ సమక్షంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ఈవిఎమ్‌లు, వివిఫ్యాట్‌లపై రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా జిల్లాలోని 539 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా డోర్నకల్ నియోజకవర్గంలో 256, మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు రెండు నియోజకవర్గాలలో 26 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారి వివరించారు. డోర్నకల్ నియోజకవర్గ పోలింగ్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా మరిపెడలోని సెయింట్ ఆగస్టీన్ స్కూల్లో ఏర్పాటు చేశామని, మహబూబాబాద్ నియోజకవర్గ పోలింగ్‌కు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేశామన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 32 రూట్లు ఉండగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 32 రూట్లు ఏర్పాటు చేశామన్నారు. రూట్ ఆఫీసర్, సెక్టోరల్ అధికారులు ఉంటారని, ప్రతి సెక్టోరల్ అధికారి పరిధిలో 3 నుండి 4 పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. 101-డోర్నకల్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు 14 మందితో నోటా కలిపి 15 మందిగా బ్యాలెట్ సంఖ్యను చెప్పారు. అందుకుగాను డోర్నకల్ నియోజకవర్గంలోని 256 పోలింగ్ కేంద్రాలకు 125 శాతంగా 320 కంట్రోల్ యూనిట్లు మరో 320 బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని దాంతోపాటుగా 140 శాతంగా 358 వివి ప్యాట్లు ఏర్పాటుచేశామన్నారు. 102-మహబూబాబాద్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు 12మందితో నోటా కలిపి 13గా బ్యాలెట్ సంఖ్యను చెప్పారు. అందుకుగాను నియోజకవర్గంలోని 283 పోలింగ్ స్టేషన్లకు 125 శాతం చొప్పున 353 కంట్రోల్ యూనిట్లు మరో 353 బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని దాంతో పాటుగా 140 శాతంగా 396 వివి ప్యాట్లు ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ యూనిట్లను బ్యాలెట్ యూనిట్లను వివి ప్యాట్లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఈనెల 29వ తేదీన పోలింగ్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందని, తిరిగి 30వ తేదీ సాయంత్రం పోలింగ్ అనంతరం ఈవీఎంలను వివిప్యాట్లను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రితో పాటు అప్పగించాల్సి ఉంటుందన్నారు. ఈ సమీక్షలో డోర్నకల్ రిటర్నింగ్ అధికారి నరసింహారావు మహబూబాబాద్ రిటర్నింగ్



అధికారి అలివేలు నోడల్ అధికారులు ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23, 24 తేదీలలో హోం ఓటింగ్...

మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారి అలివేలు వెల్లడి

హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఈనెల 23, 24 తేదీలలో చేపడుతున్నట్లు మహబూబాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అలివేలు తెలిపారు. ఆదివారం హెూమ్ ఓటింగ్ కార్యక్రమం పై 102- మహబూబాబాద్ నియోజకవర్గ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అలివేలు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 30 రూట్స్ లోగుర్తించిన 471 మంది హెూమ్ ఓటర్లు నివేదికను సంబంధిత పార్టీ ప్రతినిధులకు అందజేస్తూ ఈనెల 23, 24 తేదీలలో హెూమ్ ఓటింగ్ చేపడుతున్నామని ఓటర్లు అందుబాటులో ఉండాలన్నారు.

రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు : కలెక్టర్

వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఖచ్చితమైన ప్రమాణాలను పాటించాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వద్దని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పీఏసీఎస్, ఐకేపీ, మెప్మా జీసిసినిర్వాహకుల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు, సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు డబ్బులు అందేలా ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, పౌరసరఫరాల శాఖ అధికారి రవీందర్ జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కృష్ణవేణి, జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, జీసీసీ జిల్లా మేనేజర్ సమ్మయ్య, ఐకేపీ నుండి డిపిఎం నళిని, మెప్మా నుండి కోఆర్డినేటర్ విజయ లక్ష్మి, పాక్స్ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిక్షణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ హై స్కూల్లో ఉచిత కరాట శిక్షణను ఇవ్వనున్నట్లు శిక్షకుడు విక్రమ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని విద్యార్థినీ, విద్యార్థులు కరాటే శిక్షణ కోసం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో ఉదయం 6 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థినీ, విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

కోర్టు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కోర్టులో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర హైకోర్టు జడ్జీలు నగేష్, భీమపాక,ఎన్.రాజేశ్వరరావులతో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్,న్యాయవాదులు పాటిల్ పాల్గొన్నారు.



ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం



భారతదేశం ఉక్కు మహిళ, భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబి హటావో అనే నినాదంతో పేద ప్రజల బతుకులు వెలుగులు నింపిన దేవత ఇందిరా గాంధీ అని, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి దోహదపడ్డారని, అనేక పరిశ్రమలు స్థాపించి యువతకు మార్గదర్శిగా నిలిచారని, బ్యాంకులను జాతీయకరణ చేసి ప్రజలందరికీ చేరువ చేశారని, దేశ ప్రజల గుండెల్లో భారతరత్నగా ఉక్కు మహిళగా చిరస్థాయిగా వారు నిలిచిపోతారని కొనియాడారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ బోడ రమేష్, ఏనుగుల రాకేష్, లోకుంట్ల శివమ్మ, పెద్దిని వెంకటేశ్వర్లు, నందగిరి భద్రయ్య, కోడి శ్రీనివాస్, వట్టం సాంబశివరావ్, గౌరీశెట్టి వెంకన్న, రామగిరి వెంకటేశ్వర్లు, తాటి జనార్ధన్, సూర్యనారాయణ, మధుకర్ రాజు, రవి నాయక్, నరేష్ నాయక్, సీత్య, చంద్రు, కిషన్, అభిషేక్, గండు నాగరాజు, మహేష్, సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసి అభ్యర్థిని గెలిపించాలని గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ న్యూడెమోక్రసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోకాళ్ళ కృష్ణను గెలిపించాలని అ పార్టీ మండల ఎన్నికల కన్వీనర్ జి.సక్రు కోరారు. ఎన్‌డి ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ గెలుపును కాంక్షిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం లో మద్దివంచ గ్రామంలో ఆదివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని ఎన్‌డి అధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ, సర్పంచ్ కుసిని బాబురావు, మండల నాయకులు గౌని భద్రయ్య సిహెచ్ గణేష్, మనోహర్, ఖాజా, మంగిలాల్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) బహిరంగ సభ : తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



భద్రాచలం నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య గె లుపుకై మండల కేంద్రంలో నేడు బస్టాండ్ సమీపంలో దేవస్థానం మైదానంలో తలపెట్టే బహిరంగ సభను జయప్రదం చేయడానికి కార్యకర్తలు కృషి చేయా లని ములుగు జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపుని చ్చారు. ఆదివారం మండల కేంద్రంలో కట్ల నరసింహ చారి అధ్యక్షత న జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు ,కేరళ రాష్ట్ర లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ విజయరాఘన్, కేంద్ర కమిటీ సభ్యులు బీ వెంకట్‌తో పాటు రాష్ట్ర కమిటీ,భద్రాచలం, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవు తున్నారని, జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు వాసు, గఫూర్, మండల నాయకులు రవి, ముత్తయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.



15 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది : సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

రానున్న పదిహేను రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోతుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబ శివరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామం లో గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మోయినుద్దీన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంబశివరెడ్డి మాట్లాడుతూ మరో పదిహేను రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేస్తుందని అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా స్థానికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న ధనసరి సీతక్క ప్రభుత్వంతో పోరాటం చేసి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ములుగు జిల్లాకు తీసుకువచ్చా రని తెలిపారు. కరోనా సమయంలోను భారీ వరదలు సంభవించిన సమ యంలోనూ ప్రజలకు అండగా నిలబడ్డ సీతక్కకు ఈ జిల్లా ప్రజానీకం ఎప్పటికి రుణపడి ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు గిరిజన చట్టాలకు సంబంధించిన కోర్టు తీర్పును సీతక్కకు ఆపాదించటం సమం జసం కాదన్నారు. ఆడ బిడ్డగా అందరికీ అందుబాటులో ఉన్న సీతక్కను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు పేద ఉపయోగంగా ఉన్నాయన్నారు. ములుగు నియోజకవర్గ శాసనసభ్యు రాలుగా సీతక్కను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాల బాలకష్ణ, లక్కీ, వెంకన్న, కటకూరి శేషయ్య, తొండపు సంజీవరెడ్డి, చౌదరి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్కను ఆదరించాలి

ఏఐటియుసి జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ - ములుగు

మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు ,హమాలి కార్మికులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సీతక్క భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎటునాగారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు హమాలీలతో సీతక్క గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రధానంగా మధ్యాహ్న భోజన కార్మికులకు, అంగన్వాడి కార్యకర్తలకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినందున కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం బాధ్యత కార్మికులపై ఉందని వారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి నాసర్, సిపిఐ గోవిందరావుపేట మండల కార్యదర్శి వడి సారయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, మధ్యాహ్నం భోజనం నాయకులు పోరెడ్డి ప్రమీల, కల్పన, పి మణమ్మ, సమ్మక్క, రామక్క, పార్వతి, కొమరమ్మ ,సాలమ్మ, లక్ష్మి, కల్పన, లత, సరిత, మహాలక్ష్మి సమ్మక్క, రజిత, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంతో పేదల సంక్షేమం

నవతెలంగాణ-మల్హర్‌రావు





తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే పేదలకు సంక్షేమంగా ఉన్నారని, కేసీఆర్ అంటేనే ప్రజలకు ధైర్యమని, మంథని ఎమ్మెల్యే పుట్ట మదును అత్యధిక మెజార్టీతో గెలి పించాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజా అ న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని మున్సిపల్ పరిధి పలు వార్డుల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన వెగోలపు సమ్మయ్య, తాటి శ్రీదర్ 48 గంటలు గడవకముందే సొంత గూటికీ చేరడంతో గులాబీ కండువా కప్పి శైలజా సాధారణంగా ఆహ్వానించారు. అనం తరం ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి మం థని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రతి గహిణికి ఇంటి అవసరాలకు మూడు వేలు, రూ.400లకే గ్యాస్‌సిలిండర్‌తో పాటు కేసీఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటి ఏర్పాటు తర్వాత పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పోయాయని గొప్పగా ఆలోచన చేసి ఉపాధి మార్గాలు కల్పించామని, ఆకు విస్తర్లు తయారీతో మహిళలకు ఆర్థిక చేయూత అందించా మని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ ను ఆశీర్వదించాలని కోరారు.

జోరుగా కొనసాగుతున్న కారు ఇంటింటి ప్రచారం

గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామ 8వ వార్డులో బడే నాగజ్యోతి అత్యధిక మెజారిటీ గెలుపు కోసం ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పస్రా పరిధిలో బీఆర్ఎస్ మూడు ఎంపీటీసీలను గెలుచుకోవడంతోపాటు జడ్పిటిసికి భారీ మెజా రిటీని అందించింది. పట్టు కోల్పోకుండా ఉండేందుకు బీఆర్ఎస్ వర్గాలు గట్టిగా శ్రమిస్తున్నాయి. పిఎసిఎస్ డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి, వరదం చందర్, రాజు, భూక్య సుమలత, పట్టపు వెంకట్ రెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, కడారి తిరుపతి, కొండి రమేష్, వెలిశాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పస్రాలో....

మేజర్ గ్రామపంచాయతీ పస్రా ఏడో వార్డులో పి ఎ సి ఎస్ డైరెక్టర్ శ్యామల జ్యోతి- సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆదివారం కెసిఆర్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటి కొండ శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకుడు నల్ల సుదర్శన్ రెడ్డి, సామా వెంకన్న, సూడి మోహన్ రెడ్డి, పగడాల భద్రారెడ్డి యానాల మధు, సూడి ఇంద్రారెడ్డి, యాస బాల్ రెడ్డి, సామ చక్రా రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలి : సాంబారావు

నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఎన్నికల ఇన్చార్జ్ సాంబార్ సాంబారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎన్నికల ఇన్చార్జి సాంబారావు హాజరై బడే నాగజ్యోతిని ఆదరించాలని అభ్యర్థించారు. గోవిందరావుపేట ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యుల్లు తలసిల ప్రసాదరావు, పి మధుసూదన్ రెడ్డి భూక్య దేవానాయక్ లకావత్ నరసింహనాయక్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మాచినేని సాంబయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి బాబర్,నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు





మంథని ఎమ్మెల్యేగా తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో వాడవడకు విస్త తంగా ప్రచారం చేపట్టారు. ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమ లు చేస్తామన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మొద్దన్నారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి,ఎంపిటిసి ఏనుగు నాగరాని,ఫ్యాక్స్ డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు,ఉప సర్పంచ్ లు చెంద్రయ్య, మమత,నాయకులు జంగిడు శ్రీనివాస్, కేశారపు చెంద్రయ్య, బొబ్బిలి రాజు గౌడ్,సమ్మిరెడ్డి,సారయ్య, ఇందారపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహదేవపూర్ అధ్యక్షులు అక్బర్ ఖాన్ గుడాల శ్రీనివాస్, దాబాడే బాలాజీ ఆధ్వర్యంలో 6 గ్యారంటీల గురించి వివరించారు. కాళేశ్వరంలో గడపగ డపకు తిరిగారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని అన్నారం (నాగెపల్లి)లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. అనంతరం పథకాల గ్యారెంటీ కార్డుల ను పంపిణీ చేశారు. అన్నారం ఎంపీటీసీ మంచినీల్ల దుర్గయ్య , మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు ,కాంగ్రెస్ నాయకులు, చేకుర్తి శంకర్, నగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సిద్ధాంతి భాను ప్రకాష్ శ్రీధర్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటివరకు వారం రోజుల క్రితం బొమ్మపూర్ గ్రామానికి చెందిన కుమ్మం పద్మ, దేవస్థానం డైరెక్టర్ మండలానికి చెందిన ఇద్దరు డైరెక్టర్లు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు

కాంగ్రెస్ దిశానిర్ధేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీదర్ బాబు స్వగహంలో ఆదివారం నిర్వహించిన దళిత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దండు రమేష్, మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం హాజరయ్యారు. ఎన్నికలో అనుచరించే విది విధానాలపై ప్రచార కార్యక్రమాలపై ఐదు మండలాల దళిత కాంగ్రెస్ మహాదేవపుర్, కటారాం, మలహార్, మహా ముత్తారాం పలిమల మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. దళిత కాంగ్రెస్, సీనియర్ నాయకులుపాల్గొన్నారు

గుడుంబా విక్రయిస్తున్న నలుగురిపై కేసు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబాను విక్రయిస్తున్న నలుగురిపై ఆది వారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో చల్వాయి మరియు బుసాపురం గ్రామాలలో సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. గ్రామంలో చల్వాయి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అదే విధంగా బుస్సాపర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గుడుం బాను విక్రయిస్తూ పట్టుబడడం జరిగింది. చల్వాయి గ్రామానికి చెందిన ఎండి గౌసియా, పీరిల్ల కష్ణవేణి, బుస్సాపూర్ గ్రామానికి చెందిన పోరిక కమలమ్మ , పాయం వెంకటమ్మ వీరి నలుగురు నుండి ఒక్కొక్కరి వద్ద 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. గుడుంబాను విక్రయించడం చట్టరీత్యా నేరం నిల్వ ఉంచిన విక్రయించినా చర్యలు తప్పవని ఎస్సై మస్తాన్ హెచ్చరించారు.

ప్లంబర్స్ జిల్లా యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ - ములుగు

జిల్లా ప్లంబర్స్ యూనియన్ నూతన కమి టీని ఆదివారం జిల్లాకేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊకంటి కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పోరిక శ్రీనివాస్, కార్యదర్శిగా ఊకంటి కిషోర్ రెడ్డి, కోశాధికారిగా అజ్మీర రతన్, సలహాదారు లుగా వలీ, శ్రీను, పోలె బెనర్జి, కిరణ్, సమ్మయ్య ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు కిరణ్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ అభివద్ధికి తన వంతు సహాయం చేస్తానని అన్నారు. సంఘం సభ్యుల నిర్ణయం మేరకు నడుచుకొని ముందుకునడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్లంబర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ముళుగు - భూపాలపల్లి
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

బీఎల్‌ఓల ద్వారా పంపిణీ : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి (108) శాసనసభ నియోజక వర్గం పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓ) ద్వారా ఓటర్ సమాచార చీటీల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులతో పాటు నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లోనీ బీఎల్‌ఓలకు ఓటర్ సమాచార స్లీప్‌లు అందజేయడం జరుగుతున్నదని, పోలింగ్‌కు ముందుగానే ప్రతి ఓటరుకు సంబంధించిన పోల్ చీటీలు అందజేస్తామని తెలిపారు. ప్రతి పోల్ స్లిప్‌పై భారత ఎన్నికల సంఘం బార్ కోడ్ ముద్రించి ఉంటుందన్నారు. దాన్ని స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం పూర్తి వివరాలు ప్రత్యక్షం అవుతాయని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని మొత్తం 317 పోలింగ్ కేంద్రాల పరిధి లో ఇప్పటి వరకు 2,73,627 స్లిప్పులకు గాను 1,55, 426 స్లీప్‌లు 56.8శాతం పంపిణీ చేశామని, మిగిలినవి రెండు,మూడు రోజుల్లో పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ చీటీతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని తీసుకుని ఓటర్లు ఈ నెల 30న జరిగే పోలింగ్ కేంద్రానికి ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటలోపు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- భూపాలపల్లిలో సత్యనారాయణ రావును అధిక మెజార్టీతో ఆదరించాలి
- తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

నవతెలంగాణ-భూపాలపల్లి

అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయమని భూపాలపల్లి లో కూడా గండ్ర సత్యనారాయణ రావును అధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణఉద్యోగుల సంఘం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, వైఎస్సార్టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్పార్టీ రాష్ట్ర నాయకులు రాంనర్సింహారెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదాండారాం మాట్లాడారు. తెలంగాణ విద్యార్థుల ఆత్మబలిధానాలు, ప్రజలు చేసిన పోరాటాల వల్ల తెలంగాణసిద్దిస్తే, తానే తెచ్చాని ముఖ్యంత్రి కేసీఆర్ అధికార పీఠ మెక్కి నిరంకుశ పాలన చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు పాలనను మరిచి వనరుల దొపిడి చేశారన్నారు. ల్యాండ్ సెటిల్ మెంట్, భూ ఆక్రమణలు వీరి ప్రధాన వనరులన్నారు. కేసీఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే కమీషన్లు రావాని కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారన్నారు. కమీషన్ల పేరిట ప్రాజెక్టును నాణ్యత లేకుండా నిర్మించడం వలన కాలేశ్వరం, అన్నారం ప్రాజెక్టులు కుంగి పోతున్నాయన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలనకు కాలేశ్వరం ప్రాజెక్టు మచ్చు తునకగా మిగలనుందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బొగ్గు, ఇసుక తదితర వనరులకు పెట్టిన పేరుందన్నారు. ఇక్కడ ఖనిజధారిత పరిశ్రమలు నెలకోల్పక పోగా, ఇక్కడనుంచి బొగ్గు, ఇసుకపై వస్తున్న కోట్లాది రూపాయల సీఎస్సార్ నిధులను మంత్రులు వారి నియోజక వర్గాలకు తరలించు పోయారని ఆరోపించారు. ఆనిధులతో జిల్లాలో విద్యా, వైద్యరంగాన్ని పూర్తి స్థాయిలో అభివద్ధి చేసుకోవచ్చాన్నారు. అధికార పార్టీల నాయకులు డబ్బుల సంచులతో వస్తున్నారని, వారి మాయ మాటలకుమోస పోకుండా అవినీతి పాలనను అంత మొందించడానికి పార్టీలకతీతంగా ప్రజలు ఎకమై కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోదండరాం పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత రెండు సార్లు గెలుపు అంచులకు వెళ్లి ఓటమి చెందిన 12 ఎళ్లుగా ప్రజల కోసం పోరాటం చేస్తున్నానని, నియోజక వర్గ ప్రజలు, పార్టీలకతీతంగా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గండ్ర సత్యనారాయణరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీల నాయకులు అభివాదం తెలిపారు. ఈసమావేశంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు తిప్పాల రాజేందర్ కేతరాజు సాంబమూర్తి తదితర పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ కార్య కర్తలు నాయకులు మహిళలు భారీ సఖ్యలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గార్ల సమక్షంలో కాటారంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు ఆదివారం బయలు దేరి వెళ్లారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

రూ. 2లక్షల రుణమాఫీ

- ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ విఫలం
- మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,24 గంటలు ఉచిత కరెంట్ అమలు చేయడం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు పేదలకు వారంటీలని తెలంగాణ కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గం లోని పాలకుర్తిలో గడపగడపకు విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు నిత్యావసర ధరలు పెరిగినాయని,కాంగ్రెస్ హయంలో రూ.185కే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేశామన్నారు.కేసీఆర్ పాలనలో రేషన్ షాప్ బియ్యం షాప్ ఐపోయిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం, అర్హులకు రేషన్ కార్డులు,పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు, మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల రూ.2,500, గ్యాస్ సిలిండర్ రూ.500 లకే, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రూ.2 లక్షల రుణమాఫీ ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ.15,000రూ వ్యవసాయ కూలీలకు రూ.12,000రూ,వరి పంటకు రూ.500రూ బోనస్ గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నే షనల్ స్కూల్ వద్దులకు వితంతులకు రూ.4000 నెలవారీ పింఛన్,రూ.10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగు లకు ప్రతినెల రూ.4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. -అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు.రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉందన్నారు.రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిం దన్నారు. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో భూపాలపల్లి అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అత్యంత వెనుకబడి ఉన్న భూపాలపల్లి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలోనే అత్యంత శరవేగంగా అభివద్ధి చెందిందని భూపాలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, శాసనసభ మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిలు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బాంబుల గడ్డ, (సిఆర్ నగర్) లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వధా సభలో గండ్ర రామణారెడ్డి మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంలో వార్డులో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ.. సిఆర్ నగర్, బాంబుల గడ్డ ప్రాంతాలు 15 సంవత్సరాల క్రితం చాలా వెనుకబడిన ప్రాంతంగా ఉందని కనీస సౌకర్యాలు కూడా లేక కాలనీ వాసులు ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ 10 సంవత్సరాలలో చాలా అభివద్ధి చేసుకున్నామ ని తెలిపారు.ప్రధాన సమస్యగా ఉన్న మంచినీటి, డ్రైనేజీ సమస్య తీర్చడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేకమంది నిరుపేదలు ఉన్నారని, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో బాంబుల గడ్డ ప్రాంతానికి చెందిన 40మంది నిరిపేద ప్రజలకు ఇళ్ళు అందించడం జరిగిందన్నారు.ఈ ప్రాంతాన్ని రానున్న రోజుల్లో మరింత అభివద్ధి చేసుకుందామని తెలిపారు. గృహాలక్మి పథకం ద్వారా అర్హులైన అందరికి రానున్న రోజుల్లో ఇళ్ల నిర్మాణముచేస్తామని, ఇంకా అభివద్ధి నిరంతరం కొనసాగాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో గండ్ర వెంకటరమణరెడ్డిని అధిక మెజారిటీతో ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్ పర్సన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ వార్డ్ కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపుతో ఆశీర్వదించి అభివృద్ధిని స్వాగతించండి

- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట



ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తే అభివృద్ధిని స్వాగతించినట్లేనని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడేనాగజ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలానికి వచ్చిన నాగజ్యోతి ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మంపేట, చెరుపల్లి, అబ్బాయిగూడెం, బాలన్నగూడెం, నీలాద్రిపేట, బోరునర్సాపురం,కొత్తూరు మొట్లాగూడెం, కొమటిపల్లి, మంగపేట, కమలాపురం గ్రామాల్లో పర్యటించారు. నాగజ్యోతి పర్యటించిన ప్రతి గ్రామంలో ప్రజలు పూల మాలలు, బతుకమ్మలు, మంగళ హారతులతో ఎదురేగి ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రచారంలో తనకు ప్రజల నుండి లభిస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే బీఆర్ఎస్ గెలుపు ములుగు నియోజకవర్గం నుండి ప్రారంభమయ్యేలా ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అన్ని గ్రామాలు అభివద్ధి చెందుతాయని ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయడం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నాకు జన్మనిచ్చింది కామ్రేడ్ ప్రభాకరన్న అయితే రాజకీయ పునర్జన్మనీచ్చింది కెసిఆర్ అని వెల్లడించింది. తనకు జడ్పి చైర్మన్ గా అవకాశం వచ్చిన కొద్దీ సమయంలోనే మల్లంపల్లి గ్రామాన్ని మండలం చేయడం, ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించడంతో పాటు ఏటూరునాగారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటులో ఈ ప్రాంత బిడ్డగా నా వంతు కషి చేశానని తెలిపారు. ములుగు ప్రాంతం మరింత అభివద్ధి చెందాలంటే తనను ఆదరించాలన్నారు. అనంతరం బుచ్చంపేట గ్రామంలో సుమారు 50మంది కాంగ్రెస్, బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యాగ్గడి అర్జున్, పొదేం రాంబాబు, చిట్టీమల్ల బాలకష్ణ, బూర్గుల వెంకటమల్లు, ముసలయ్య, రావుల రమణ, గొల్లపెల్లి శ్రీను,లొల్లీ శంకర్, నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, సీనియర్ నాయకులు, పచ్చ చిట్టిమల్ల సమ్మయ్య, రజిత చిలకమర్రి రాజేందర్, సిద్ధంశెట్టి వైకుంఠం, మోదుగు బాబు,బడిశా నాగరమేష్ నర్సిహరావు, కోరం సంతోష్, పాయం రమేష్, కోరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి శ్రీనివాస్‌ను కలిసిన రామప్ప ముంపు బాధితులు

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం కలిసి తమ సమస్యలను తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి పాపయ్యపల్లి గ్రామలోకి రామప్ప చెరువు బ్యాక్ వాటర్ తో ముంపునకు గురై పంట పొలాలు, పక్క ఇల్లు, నీట మునుగుతూ ఇబ్బందులకు గురైననష్టపోతున్నాంఅంటూ ప్రతి సంవత్సరం వర్షాకాలం ఆరంభంలోనే మా గ్రామానికి రామప్ప చెరువునీటి వరద నీరు అధికంగా వచ్చి బ్యాక్ వాటర్ ద్వారా మా గ్రామం నుండి జిల్లా కేంద్రానికి రాకపోకలు బందు అయి పడవల సహాయంతో బయటికి దాటే పరిస్థితి ఏర్పడుతుందని. వందల ఎకరాలు నీట మునిగి చేతికి అందిన పంట ముంపుకు గురై నష్టపోతున్నామని ముంపు ప్రాంత ఇండ్లు శిథిలావస్థలకు గురై కూలిపోతున్నాయని అన్నారు. ములుగు బుద్దారం హైవే రోడ్డు నుండి మా గ్రామానికి మధ్యలో ఐ లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, గ్రామం నుండి స్మశాన వైకుంఠ ధామం వరకు బీటీ రోడ్డు వేయాలని, ముంపు బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించాలని,ముంపు బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి వారి సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని మాట్లాడుతూ ఈనెల 24 న జిల్లా కేంద్రానికి వస్తున్న సీఎం కేసీఆర్ దష్టికి తీసుకుపోయి తగిన న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సబ్బని రామచందర్, జాన పట్ల సంపత్, గాజుల సాంబయ్య, మల్యాల కొమురయ్య, లావుడియా సమ్మయ్య, అజ్మీర శ్రీనివాస్ నాయక్, మాలోత్ రమేష్, భూక్య రమేష్, ధరం సోద్ సదర్ లాల్, మాడుగుల భాస్కర్, సాంబయ్య వాసాల భద్రయ్య,గాజుల శ్రీనివాస్, గాజుల రవి, గాజుల రాజనర్సయ్య, ప్రశాంత్ అజ్మీర, వీరన్న, రవీందర్, కాసర్ల సాంబయ్య, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, స్థానిక ఎంపీటీసీ గోపు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగ, పేదల సమస్యలు తీరాలంటే సీతక్కను ఆదరించాలి

ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ- ములుగు

నిరుద్యోగ, పేదల సమస్యలు తీరాలంటే సీతక్క కు ఓటేసి గెలిపించాలని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు.పస్రా గ్రామంలో ఆదివారం సీతక్కకు ఓటు వేసి గెలిపించాలని యువత కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగినాయని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని అన్నారు. ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ కనీసం గ్రామానికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీలు ఉన్న ఉద్యోగాలు ఊడదీయడం కెసిఆర్ పని అని ఆయన అన్నారు. కెసిఆర్ ఇంట్లోనే నాలుగు ఉద్యోగాలు ఉన్నాయని వేరే వారికి ఇక్కడ ఉద్యోగాలు లేవని ఆయన విమర్శించారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, కోరుకున్న తెలంగాణ ఇదేనా అని, విద్యార్థులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అమరవీరులు అయినారని వారి త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలన జరుగుతుందని, కెసిఆర్ తెలంగాణ ద్రోహి అని ఆయన అన్నారు. సకల జనుల 44 రోజులు సమ్మె చేసినారని సకల జనుల త్యాగ పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరుద్యోగ యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వం పెల్లి సారయ్య ఇనుముల సుధాకర్ సతీష్ కల్వల సంజీవ తదితరులు పాల్గొన్నారు.



దోపిడి పాలన అంతం చేద్దాం ... తెలంగాణను రక్షించుకుందాం

తెలంగాణ ఉద్యమకారుల వేదిక పిలుపు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడిపోయిన తెలంగాణను అభివద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో రెండు దశాబ్దాల ప్రజల పోరాటం, ప్రాణాలను త్యాగం చేసిన యువకులు, సబ్బండ వర్గాల సహాయ నిరాకరణతో సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్‌కు అధికారం అప్పగిస్తే సీమాంధ్ర దోపిడీని మించిన దోపిడీకి పాల్పడి, తెలంగాణ సమాజాన్ని, నిరుద్యోగులను వంచించి వారి త్యాగాలను అపహాస్యం చేసిన కెసిఆర్‌ను ఓడించి తెలంగాణను రక్షించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, సాయిని నరేందర్, చాపర్తి కుమార్ గాడ్గే పిలుపునిచ్చారు.తెలంగాణను రక్షించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆదివారం ములుగు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంచి గోవిందరావుపేట మండలం పస్రా చౌరస్తాలో మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని, విద్య, వైద్య రంగాలను అభివద్ధి చేసి ప్రజలకు సేవ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పేరుకే జిల్లాను ప్రకటించింది కానీ దానికి కావాల్సిన వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అభివద్ధిలో వివక్షత చూపిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ప్రతిపక్ష పార్టీకి చెందడం, కె సి ఆర్ ప్రలోబాలకు లొంగకుండా, గెలిచిన పార్టీని మోసం చేయకుండా నియోజకవర్గ ప్రజల పక్షాన ధైర్యంగా సీతక్క నిలబడిందని అన్నారు. అలాంటి బలమైన ఆదివాసీ నాయకురాలును ఓడించాలనే కుట్రతో ప్రాంతేతర ఆధిపత్య వర్గాల నాయకులను డబ్బు సంచులతో దించి అనైతిక రాజకీయాలు చేస్తున్న బి ఆర్ ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. గత 10 ఎండ్లలో దోపిడీ పాలన చేసిన బి ఆర్ ఎస్‌ను ఓడించాలని రాష్ట్రం మొత్తం ముక్త కంఠంతో నినదిస్తుంటే రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రజలు, అన్ని సర్వేలు చెపుతుంటే ములుగు లో మాత్రం బిఆర్ఎస్ గెలుస్తుందని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఈ ప్రాంత ప్రజలు నమ్మకూడదని అన్నారు. నియోజవర్గంలోని ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యమకారులు, విద్యార్థి యువత, రైతులు, మహిళలు, ప్రజా సంఘాల వారు పార్టీలకతీతంగా సీతక్కను గెలిపించి భవిషత్ లో నియోజకవర్గ అభివద్ధిలో భాగస్వాములవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చింత కష్ణ, నాయకులు చింత క్రాంతి, ఈక జగ్గారావు, రాంబాబు, పులుగుజ్జు వెంకన్న, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రస్పూత్ సీతారాం నాయక్, బూక్యా రాజు తదతరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంను ప్రముఖుల సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్





మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని కరీంనగర్ జిల్లా ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ ఏ.సతీష్ కుమార్ఐపీఎస్అడిషనల్ డీ జీ దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారికీ అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ని కరీంనగర్ జిల్లా ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఎంఆర్ రవికుమార్ దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారికీ అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సింగరేణి ప్రైవేటీకరణ నిలిపివేయాలి : కోదండరాం

నవతెలంగాణ -కోల్ బెల్ట్:

సింగరేణిలో కాంట్రాక్టర్ల దోపిడీని అరికట్టి ప్రైవేటీకరణను నిలిపివేయాలని తెలంగాణ జన సమితి చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం బాతాల రాజ్ భవన్ లో జరిగిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశానికి ఉపాధ్యక్షులు మిట్టపల్లి కుమారస్వామి సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరై ప్రసంగించారు. సింగరేణి ప్రైవేటీకరణకు టిఆర్ఎస్ ప్రభుత్వమే ముందడుగు వేసి మంచి క్వాలిటీ కలిగిన తాడిచర్ల బ్లాకులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ వేలంపాట ద్వారానే బొగ్గు బ్లాకులను దక్కించుకోవాలని నిబంధనను తొలగించి బొగ్గు బ్లాకులను వేలం పాట లేకుండా సింగరేణి సంస్థకే అప్పగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ కాస్టు ఉండవన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణిలో ఓపెన్ కాస్ట్ విధానం ద్వారా కాకుండా అండర్ గ్రౌండ్ భూగర్భ గనుల ద్వారానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలని, తద్వారా ఎక్కువమందికి ఉపాధి దొరుకుతుందని, అంతేకాకుండా పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో 8, 9 నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కార్మికుల ఓట్లు రాజకీయ పార్టీలకు కీలకమైనందున వారి సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో పార్టీలు నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. కార్మిక సంక్షేమానికి, సమస్యలపై పోరాటానికి కార్మిక యూనియన్లే జీవమని, చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కార్మిక సమస్యలపై, ప్రైవేటికరణపై ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి కెసిఆర్ కు జేబు సంస్థలా మారిందని, రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి , వారి సొమ్మును అక్రమంగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నుద్దేశించి సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పెడచెవిన పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కోసం, కార్మికుల మెరుగైన జీవితాల కోసం బలమైన పోరాటాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర కమిటీని



ఆయన ప్రకటించారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ కోదండరాం, అధ్యక్షులుగా కామెర గట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నీరటి రాజన్న, ఉపాధ్యక్షులుగా దేవి సత్యం, జైపాల్ సింగ్, జనార్ధన్ ,కనకయ్య, కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, కోశాధికారిగా మాదరబోయిన వెంకటేష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎమ్మెస్ బేగ్, చంద్రశేఖర్, ఈ. శ్రీధర్, లీగల్ అడ్వైజర్ గా కిరణ్, కార్యవర్గ సభ్యులుగా రవి ,జయశంకర్, మధుకర్, చందు, విజయ్ ,సాజిత్, ఆసిఫ్ , రాజేష్ లు ఎన్నికయ్యారు. అంతకుముందు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, టీఎస్ యుఎస్ అధ్యక్షులు కామెర గట్టయ్య లు మాట్లాడుతూ సింగరేణి ప్రమాదంలో ఉందని, సింగరేణి పరిరక్షణకు కార్మిక సంఘాల ఐక్యవేదిక ద్వారా పోరాటం చేస్తున్నామని , హెచ్ఎంఎస్, తెలంగాణ ఉద్యోగుల సంఘంతో పాటు కలిసి వచ్చే సంఘాలను కలుపుకుపోతామని, ప్రస్తుతం గెలిచిన ఏఐటీయూసీ, టీబీజీకేస్‌లు తమ స్వలాభం కోసం పనిచేస్తున్నాయి తప్ప, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన సింగరేణి కార్మికుల ఊసే లేకుండా రూపొందించడం దారుణంగా అభివర్ణించారు. సింగరేణిలో ప్రధానంగా ఐదు డిమాండ్లపై ఐక్య వేదిక ద్వారా పోరాటం జరుగుతున్నదని అన్నారు. గతంలో ఒక లక్షా 16 వేల మంది కార్మికులు ఉండగా ప్రస్తుతం 39 వేల మందికి కార్మికులు కుదించబడ్డారని , దీనికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి 5 కొత్త బావుల తవ్వకాలు చేపట్టాలని, సింగరేణి హౌసింగ్ సొసైటీ ఏర్పాటుచేసి సొంత ఇంటి పథకం కింద కార్మికులకు 300 గజాల స్థలాన్ని కేటాయించి 20 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వాలని, గతంలో లాగా పరుగు పందెం ద్వారానే నూతన నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుఎస్ నాయకులు దాసరి జనార్థన్, జయశంకర్, బాపు, శ్రీనివాస్, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు

క్వింటాల్కు మద్దతు ధర 7,020

వ్యవసాయ మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి వి సుచిత్ర

నవతెలంగాణ- ములుగు



సోమవారం నుంచి జాకారం సమీపంలోని రాజరాజేశ్వరి జిన్నింగ్ మిల్లు, అన్నంపల్లి దారిలోని సాయి లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు జరుగుతాయని ములుగు వ్యవసాయ మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి వి సుచిత్ర తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తి సేకరించాలని నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి కొనుగోలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో తొలుత ములుగు మండలం ములుగు-జాకారం రహదారిలోని రాజరాజేశ్వరి పత్తి జిన్నింగ్ మిల్లు, ములుగు- అన్నంపల్లి రహదారిలోని సాయి లక్ష్మీ నరసింహ జిన్నింగ్ మిల్లు లో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు ప్రారంభిస్తామన్నారు. తర్వాత రైతుల నుంచి వచ్చే పత్తి ఆధారంగా మరికొన్ని మిల్లుల్లో కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందనీ సుమారు రెండేళ్లుగా జిల్లాలో పలు కారణాలతో సీసీఐ పత్తి కొనుగోళ్లను నిలిపివేసిందన్నారు. ఈ ఏడాది అధికారులు మళ్ళీ ముందుకు వచ్చారని ఆమె తెలిపారు.

మద్దతు ధర రూ.7,020

పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 7,020, నిర్ణయించారని,నాణ్యమైన పత్తికి మాత్రమే ఈ ధర చెల్లించనున్నట్లు ఇప్పటికే సీసీఐ ప్రకటించిందని,ప్రత్యేక యంత్రాల ద్వారా తేమ, నాణ్యత పరీక్షల ఆధారంగానే కొనుగోలు చేస్తారని తెలిపారు. కేంద్రానికి వచ్చే రైతు కచ్చితంగా ఆధార్ కార్డు తీసుకురావాల్సి ఉంటుందని, ఆధార్ ప్రమాణీకరణ తర్వాతనే కొనుగోలు చేస్తారన్నారు.

బ్యాంకు ఖాతా సరిచూసుకోవాలి

పత్తి రైతులు ఆధార్ కు అనుసంధానం చేసిన ఫోన్ నంబర్ తదితర వివరాలను సరిచూసుకోవాలని, ఆధార్ అనుసంధానించిన బ్యాంకు ఖాతాను కొనుగోలు కేంద్రంలో ఇవ్వాలని, రైతులు మార్కెట్ కార్యాలయంలో కూడా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.

1.91 లక్షల క్వింటాళ్ల అంచనా...

ఈ ఏడాది జిల్లా పరిధిలోని తొమ్మిది మండలాల్లో 23,962 ఎకరాల్లో పత్తి సాగు చేశారని,మొత్తం 1,91,696 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని, ఎకరాకు సుమారు ఎనిమిది క్వింటాళ్లు వస్తుందని, దాని ప్రకారం జిల్లా వ్యాప్తంగా అంచనాను నిర్ధారించారన్నారు.



చిన్న నాటి మిత్రుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

తమ చిన్ననాటి మిత్రుడి కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగిందని తెలుసు కున్న తోటి మిత్రులందరు ఒక్కటై మిత్రునికి ఆదివారం ఇంటి వద్ద ఆర్థిక సహాయం అందించానారు. మండలంలోని పసర గ్రామంలో ఈనెల 10వ తారీఖున పాక శ్రీశైలం కుమార్తె పాక శ్రీజ 18స" డెంగ్యూ జ్వరంతో మరణించడం జరిగిందనీ తెలుసుకున్న 1996- 97 బ్యాచ్ తోటి బాల్య మిత్రులు గ్రామంలో ఉన్న మిత్రుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. తోటి మిత్రుడు కుమార్తె అనారోగ్యంతో మరణించాడు. ఇది తెలుసుకున్న తోటి మిత్రులు తమ వంతు సహాయంగా సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మిత్రులు కలిసి ఆర్థిక సహాయం అంద చేయాలని..నిర్ణయించుకొని 42500 రూపాయలు జమ చేశారు. ఆదివారం తమ తోటి మిత్రునికి అంద చేశారు. ముందస్తుగా మా బాల్యమిత్ర లలో ఎవరికీ ఎలాంటి ఆపదలు కలిగిన ఒక్కటై ాల్య మిత్రులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న మ మిత్రులకు వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. మిత్రుల ఔదార్యాన్ని ఆర్థిక సహాయాన్ని పలువురు అభినందించారు. స్నేహానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

బీఆర్ఎస్‌కు షాక్...

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చి కాలేశ్వరం దేవస్థాన డైరెక్టర్ భాను ప్రకాష్ ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి ఎంఎల్ఏ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా ఈ సందర్భంగా శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భాను ప్రకాష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ వైఖరి నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపియ లక్ష్యంగా శ్రీధర్ బాబును భారీ మెజారిటీతో గెలిపించడానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి కృషి చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎన్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల గురించి వివరించారు. అభిమాన నాయకుడు దుద్దిల్ల శ్రీధర్ బాబుని అధ్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివద్ధి లో పాలు పంచుకోవాలనికాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీమండల్ ఎస్టీ సెల్ పిట్టల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పర్శబోయిన లచ్చయ్య , గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుల దుర్గయ్య, సీనియర్ నాయకులు ముక్కెర వెంకటి, సల్పాల రమేష్ ,సొల్ల శ్రీనివాస్, సల్పాల రాజయ్య, ముక్కెర శ్రీనివాస్,ముల్కల రమేశ్, అభిమానులు, పార్టీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



బహుజన పూజారుల గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామ బహుజన పూజారులు శివసత్తుల సేవా సమితి నూతన గ్రామ కమిటీని ఆదివారం ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మానుపెల్లి వేణు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షునిగా పోగుల ఉదయ్ కిరణ్ ను, మహిళా అధ్యక్షురాలిగా జాడి సమ్మక్కను, ప్రధాన కార్యదర్శి గా జెజ్జి దశాలమ్మ సభ్యులుగా తిరుపతమ్మ, ముత్తమ్మ, లక్ష్మీ, చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకుని శివసత్తుల హక్కుల సాధనకు దశల వారిగా ఉద్యమిస్తామని తెలిపారు.



ఘన సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో .ఆదివారం మహాదేవపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కదార్ల నాగరాజు ను సన్మానించారు. అనంతరం కదార్ల నాగరాజు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నన్ను నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు ,మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకాలకి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మైనార్టీ నాయకులకి, మహిళ కాంగ్రెస్ నాయకురాల్లకి, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, బీసీ సెల్ మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా శ్రీధర్‌బాబు అడుగుజాడల్లో మునుముందు సేవ చేయడానికి నా బాధ్యతను పెంచారని అన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శామ్యూల్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ పూర్ మండల కేంద్రంకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు శామ్యూల్ మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికి సర్పంచ్ శ్రీపతి బాపు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశాను అని కానీ శ్రీదర్ బాబు కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వకపోవడం , బడగు బలహీన వర్గాల నాయకుడు పుట్ట మధుకర్ చేస్తున్న అభివధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి బీఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది అన్నారు. రాబోయే రోజుల్లో పుట్ట మధుకర్ గారి గెలుపే ధ్యేయంగా పనిచేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మండల యూత్ అధ్యక్షులు అలిమ్ ఖాన్, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెళ్లీ రాజశేఖర్ నాయకులు అన్వర్ ఖాన్, విక్రమ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలే కేఆర్ నాగరాజును గెలిపిస్తాయి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలే వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు ను గెలిపిస్తాయని ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో గడపగడపకు నాగరాజు అనే నినాదంతో ఆదివారం ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ప్రారంభించారు.మండలం లోని మోత్యా తండా, పెద్ద తండా, అన్నారం షరీఫ్, దూప తండా గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు గెలిపే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.అలాగే మండలం లోని పర్వత గిరి,మంగ్యా తండా,రోళ్లకల్,పర్వతగిరి,చింత నెక్కొండ గ్రామాల్లో ఆయా గ్రామాల స్థానిక నాయకులు,యువకులు ఇంటింటికే వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.

తార స్థాయికి చేరిన క్రికెట్ అభిమానం.

పెళ్లి మండపాన్ని వేదికగా చేసి క్రికెట్ ను ఆస్వాదించిన నవ దంపతులు..

నవతెలంగాణ-మట్టెవాడ



క్రికెట్ ఫీవర్ తారస్థాయికి చేరింది. ప్రపంచ క్రికెట్ కప్పు చివరి మ్యాచ్ రోజున విచిత్ర ఘటనలకు నిలయంగా మారాయి. అభిమానులు చివరి ఆటను తిలకించేందుకు చిత్రాతి చిత్రమైన ఫీట్లను సాధించి వార్తలకు ఎక్కారు. అభిమానం, ఇష్టం అనేవి ఉంటే వాటికి హద్దులు ఉండవు అనే సంఘటన ఆదివారం జరిగిన పెళ్లి వేడుకలలో రుజువు అయింది. నూతన వధూవరులు తమ పెళ్లి వేదికనే క్రికెట్ ను తిలకించేందుకు చేసుకోవడంతో పెళ్లికి వచ్చిన బంధువులు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు వరల్డ్ కప్ క్రికెట్ పోటీలను ఆస్వాదిస్తున్న సంగతి తెలిసిందే అయితే. భారత జట్టు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఆడిన ప్రతి మ్యాచ్లో విజయాన్ని దక్కించుకుంటూ చివరి మెట్టుకు చేరింది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం భారత్ ఆస్ట్రేలియాల మధ్య జరగగా ఆ మ్యాచ్ని తిలకించేందుకు వరంగల్ మమ్నూర్ లో నీ హెచ్ ఆర్ ఎస్ గార్డెన్స్ లో పెళ్లి చేసుకుంటున్న వధువరులు స్టేజ్ మీద వుండి ఫోటో లు దిగాల్సింది పోయి క్రికెట్ మీద అభిమానం తో పెళ్లి మండపాన్ని, క్రికెట్ లైవ్ స్టేజ్ గా మార్చారు. ఈ సంఘటనతో ఆశ్చర్యానికి గురై పెళ్లి కి వచ్చిన బంధుమిత్రులు నోరెళ్ళ బెట్టి ఆశ్చర్యపోయారు.

వైన్ షాప్ పెట్టొద్దని మహిళల నిరసన

నవతెలంగాణ-మట్టెవాడ

జనావాసాల మధ్య వైన్ షాప్ పెట్టి తమ బ్రతుకులు ఆగం చేయొద్దని మహిళలు నిరసన బాట చేపట్టారు. రోజంత కష్టపడి పని చేసి వచ్చిన డబ్బులు మగవారు తాగడానికి తగలేస్తుండడంతో కుటుంబాలు భారం అవుతున్నాయని ఆవేదన చెందుతూ రోడ్డెక్కి వైన్ షాప్ కి వ్యతిరేకంగా కదం తొక్కారు.వరంగల్ ఖమ్మం రోడ్డు ప్రాంతంలోని రుద్రమాంబ నగర్ లో వైన్ షాప్ పెట్టొద్దు అని ఫ్లెక్సీ చేత పట్టుకొని స్థానిక మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వైన్ షాప్ కు వ్యతిరేకంగా తమ నిరసన తెలియజేసినారు. సంపాదించింది మొత్తం బార్లలో వైన్స్ లలో తగలేస్తున్నారని ఆవేదన చెందుతూ తమ బాధను వెళ్లగక్కారు. ఈ సందర్భంగా రుద్రమాంబ నగర్ లో స్థానిక మహిళలు, యువత మాట్లాడుతూ సాయిబాబా గుడి పక్కన, పాఠశాలల మధ్య వైన్ షాపు ఏర్పాటు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని ఇక్కడ వైన్ షాప్ తెరిస్తే విద్యార్థులకు దేవాలయానికి వచ్చే మహిళలకు ఇబ్బందికరంగా ఉంటుందనీ అందరికీ ఇబ్బందికరంగా ఉండే ఈ ప్రదేశంలో వైన్ షాప్ తెరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని పెద్ద ఎత్తున, ధర్నాలు నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ వైన్ షాప్ ఏర్పాటును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని తమకు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ సూపరిండెంట్, ఎక్సైజ్ సీఐలకు వినతి పత్రాలను అందజేశారు.

పదేళ్ల పాలనకు ప్రజలు స్వస్తి

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనకు ప్రజలంతా స్వస్తి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ సర్పంచ్ బాతుల రవీందర్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి మునిపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీముల పేరుతు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడి చేసిన పాలకులను గద్దె దించేందుకు ప్రజలు నిర్ణయించుకున్నారని చెప్పారు. పదేళ్ల పాలనలో పాలకులు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోపిడి చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఇటీవల మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు మన కళ్ల ముందే కుప్ప కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వారి అవినీతికి ఇంతకన్న పెద్ద సాక్ష్యం ఇంకేముందని దుయ్యబట్టారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు ప్రజలు కంకణబద్ధులై స్వచ్ఛందంగా ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు, యువకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.. ముగిసిన మోంట్ ఫోర్ట్ క్రీడా వేడుకలు..

నవతెలంగాణ-కాజీపేట

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని విద్యార్థులు క్రీడల్లో రాణించి దేశం గర్వించదగేల ఎదగాలని ట్రాన్స్కో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు.కాజీపేట ఫాతిమా నగర్ నందు గల సెయింట్ గ్యాబ్రియల్ హై స్కూల్ మైదానంలో మోంట్‌ఫోర్ట్ గేమ్స్ స్పోర్ట్స్ 2 రోజులు నిర్వహించగా ముగింపు కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ట్రాన్స్కో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి,నిట్ వరంగల్ ఫిజికల్ డైరెక్టర్ రవి కుమార్,కిట్స్ కళాశాల ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, మోంట్ ఫోర్ట్ విద్యా సంస్థల ప్రెసిడెంట్ జైకొ హొజరై క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.4 రాష్ట్రాలు 15 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశం గర్వించదగేలా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యమైన జీవితాన్ని అందిస్తాయన్నారు. శ్రద్ధగా చదివి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని, లక్ష్యాన్ని ఎంచుకొని సాధన కొరకు కృషి చేయాలి అన్నారు, అనంతరం నిట్ వరంగల్ ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని ప్రతి విద్యార్థి క్రీడారంగంలో ముందుకెళ్లాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-సంగెం

ది కాపుల కనపర్తి రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సిఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ, సహకార శాఖల యొక్క అనుమతులతో కాపుల కనపర్తి, గవిచర్ల, షాపూర్, తీగరాజుపల్లి గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ లావణ్య, సంఘ సెక్రటరీ, సీఈఓ రమణాచారి, సెంటర్ బాధ్యులు, సిబ్బంది, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

పోలీస్ నాగరాజుకు సన్మానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పోలీసు నాగరాజును ఆదివారం ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎల్లాపూర్ పోలీసు స్టేషన్‌లో రాత్రి వేళలో చిమ్మచీకట్లో రైలు కింద పడి చనిపోయేందుకు సిద్ధపడ్డ వ్యక్తిని సమయస్ఫూర్తితో వ్యవహరించి చాకచక్యంగా ప్రాణాలు కాపాడి వారి బంధువులకు అప్పగించినందుకు ఆయన సేవలను గుర్తించిన ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో శాలువాతో సత్కరించి అభినందించారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములవుతూ మానవతా దృక్పథంతో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్న వారిని సకాలంలో గుర్తించి వారి ప్రాణాలు రక్షించడానికి కృషి చేయడం గొప్ప విషయమన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజా రక్షణ కోసం పాటుపడుతున్న పోలీసులు నాగరాజును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆదర్శ ఉద్యోగులుగా రాణించాలని ఇన్‌స్పెక్టర్ గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సురేష్, ఎం.డీ.వలీ, రాజు, అశోక్, ఏఎస్సైల జనార్ధన్, నందమాచారి, హెడ్‌కానిస్టేబుల్ నరేందర్, పోలీసు సిబ్బంది క్రాంతి, సోమన్న, విద్యాసాగర్, వివేక్, సుజాత, గీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య కాపలాదారుడే ఓటరు

నవతెలంగాణ-మట్టెవాడ

ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలా దారుడే నని, ఓటు హక్కు సద్వినియోగం కాకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం పొంచి ఉందని ప్రముఖ సామాజికవేత్త, జాతి అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం నాడు వరంగల్ రామన్న పేటలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ,రాజమండ్రి కంతార మరియు అయ్యప్ప స్వామి కళాబందం వారితో కలిసి ఓటు హక్కు పై ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్,అయ్యప్ప స్వామి కళాబందం గడ్డం నరసయ్య డా:వంగరి సూర్యనారాయణ, వడ్నాల నరేందర్, రవి,శ్రీశైలం,శ్రీను, వెంకటాద్రి, స్వామి, పద్మ, లక్ష్మి , నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ ప్రాణాలను బలిగొన్న మొరం మాఫియా..

మొరం మాఫియాపై అధికారులు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో గత కొన్ని రోజులుగా మొరం దందా ఏదేచ్ఛగా జరుగుతుంది. మొరం మాఫియాకు ఫారెస్ట్ అధికారులు వత్తాసు పలుకుతూ మొరం దందాకు సహకరిస్తున్నారు. పలుసార్లు పలు కథనాలతో మొరం దందాపై పలు దినపత్రికలో వార్తలు ప్రచురణ అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకుపోవడం పట్ల ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు అద్దంగా మారింది. మొరం మాఫియా... అధికారులను సైతం లెక్కచేయకుండా ఎటువంటి అనుమతులు లేకుండా తమరిని ఎవరు ఏమి చేయలేరని, అధికారుల అండ తమకు ఉందని ఫారెస్ట్ భూములలో తువ్వకాలు చేపట్టి గ్రామాలలోని ప్రజలకు అధిక రూపాయలకు మట్టిని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మొరం తువ్వకాలను నడిపిస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు ఉండడం గమనర్హం. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వైఖరికి ఒక డ్రైవర్ నిండు ప్రాణాలను బలి కొన్నది. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు నిద్రమత్తు వీడి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని మొరం మాఫియాని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే ఎస్సై మాధవ్ గౌడ్ కథనం ప్రకారం మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన చింత రంజిత్ (26) యజమాని గోవిందు రాంబాబు దగ్గర డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇదే తరుణంలో గత రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతాన ట్రాక్టర్ యజమాని రాంబాబు డ్రైవర్ రంజిత్ కు ఫోన్ చేసి సంగెం కాల్వ సమీపంలో డాక్టర్లతో మొరం తోలుతున్నారని తన డాక్టర్ ని కూడా తీసుకొని మొరం నడిపించాలని తెలపడంతో.. గత రాత్రి ట్రాక్టర్ ని తీసుకొని మొరం పోస్తున్న స్థలానికి వెళ్లారు. డాక్టర్ లో మొరం నింపుకొని తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ కింద పడిపోవడంతో తల మీది నుండి ట్రాక్టర్ టైర్లు వెక్కి డ్రైవర్ అక్కడికక్కడే మతి చెందాడు. అదుపుతప్పిన డాక్టర్ సంగెం కాలువలోకి దూసుకెళ్లింది. గమనించిన తోటి డ్రైవర్లు మతుని తండ్రికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా డ్రైవర్ చనిపోయి ఉన్నట్లు తెలిపారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని మతుని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించారు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

పబ్జీగేమ్ ఆడవద్దని కాలేజీకి వెళ్లి చక్కగా చదువుకోమని తండ్రి మందలించడంతో కొడుకు మనస్తాపం చెందిన పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం పెగడపల్లిలో చోటుచేసుకుంది. కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య కథనం ప్రకారం.. కేయూ పోలీసుస్టేషన్ పరిధి పెగడపల్లికి చెందిన మామిండ్ల రాకేష్ (20) ఈ నెల 18వ తేదీన కళాశాలకు వెళ్లకుండా పబ్జీగేమ్ ఆడుతూ కాలయాపన చేస్తున్నాడు. ఈ క్రమంలో తండ్రి రామస్వామి కళాశాలకు వెళ్లకుండా పబ్జీగేమ్ ఎందుకు ఆడుతున్నావురా.. కాలేజీకి వెళ్లి చక్కగా చదువుకొని ప్రయోజకుడవమని కొడుకును మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన రాకేష్ ఇంట్లో ఎవరులేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య చికిత్స కోసం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు? ఎలా ఉంటున్నారు.? ఎవరితో స్నేహం చేస్తున్నారు? ఎటువంటి అలవాట్లు ఉన్నాయి.? అనే విషయాలతో పాటు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి వారి నడవడికను గమనించాలన్నారు. చిన్న పిల్లలు, యువకులు, చదువుకునే విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ నుంచి దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆన్‌లైన్ గేమ్స్, వెబ్‌సైట్లు, లావాదేవిల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కువగా యువకులు, ఉద్యోగులు, చదువుకున్న వారు ఆన్‌లైన్ మోసాలతోనే మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండి తమను తాము రక్షించుకొని ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు.

అంగరంగ వైభవంగా ఆలయ పునఃప్రాణప్రతిష్ట

నవతెలంగాణ-ధర్మసాగర్

శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం పునఃప్రాణప్రతిష్ట అంగరంగా వైభోగంగా జరిగింది. మండలంలోని ముప్పారం గ్రామంలో ఆదివారం శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం ఛైర్మెన్ శివ స్వామి ప్రవీణ్ రవీంద్ర సారథ్యంలో వేదపండితులు శ్రీ బ్రహ్మ శ్రీ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పున ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వారు ఈ ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు ఉమా మహేశ్వరుల శాంతి కళ్యాణంతో పునఃప్రతిష్ట కార్యక్రమం పూర్తి అయిందని తెలిపారు.ఈ మహాయజ్ఞానికి సహకరించిన దాతలకు, కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు , పెద్దలకు వారు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం పునఃనిర్మాణం వ్యవస్థాపకులు మరియు ఛైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర, విగ్రహాలు మరియు జీర్ణోద్ధరణ దాతలు పర్వతనేని వాణి శ్రీధర్ గారు, టీఎస్ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొన్నే రవీందర్ రెడ్డి, దారవు రాములు, పొనకంటి నారాయణ, కార్యదర్శి పల్లె రమేష్, కోశాధికారి కుడుతాజి రవీందర్, సహాయ కార్యదర్శి ఏతిరాజుల నరసింహస్వామి, గొట్టిముక్కుల సురేష్ కుమార్,మాజీ ఎంపీటీసీ మేకల విజయ్ కుమార్, సభ్యులు కొరుకొప్పుల అనిల్, సులుగూరి బిక్షపతి, వల్లేపు మొగిలి, గడ్డం రాజయ్య,మారబోయిన యాదగిరి, శ్రీనివాస్, తిరుమల్, సులుగూరి సాంబరాజు, గూళ్ళ కొమురయ్య,వజ్ర రాజబాబు, కందారపు రామకష్ణ, చేర్గొజు నాగభూషణం, చిట్యాల రాజేష్, శేఖర్, గోనేల రాజు సులుగూరి కృష్ణంరాజు, తదతరులు పాల్గొన్నారు.

